జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ.5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 7 సంచిక 299 | హైదరాబాద్, జనవరి 08 సోమవారం 2024 | 8 పేజీలు | వెల : 5.00

# సంకెళ్లను తెంచి..
# స్వేచ్ఛను పంచి..



## నెల రోజుల ప్రయాణం కొత్త అనుభూతిని ఇచ్చింది

పేదలు, యువత, ఆడబిడ్డల మొఖాల్లో ఆనందం చూసిన

మా నడక ఉజ్వల భవిత వైపునకు అడుగులు వేస్తోంది

ప్రజలు నన్ను గుండెల్లో పెట్టుకున్నరు

ఇక ముందు కూడా నా బాధ్యత నిర్వర్తిస్త

కాంగ్రెస్ పాలనపై సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్

**హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:** తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నెలరోజులు పూర్తి చేసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో డిసెంబర్ 7న ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత తనదైన బ్రాండ్ పాలనతో ముందుకు సాగుతున్నారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీల్లో రెండింటిని అమలు చేశారన్నారు. ఇతర హామీల అమలు కోసం ప్రజాపాలన పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ నేపథ్యంలో 30 రోజుల కాంగ్రెస్ పాలనను గుర్తుచేస్తూ రేవంత్ఆసక్తికర ట్వీట్ చేశారు. నెల రోజుల ప్రయాణం తనకు కొత్త అనుభవాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. సంకెళ్లను తెంచి, స్వేచ్ఛను పంచి జనం ఆకాంక్షలను నిజం చేస్తూ సాగిన ఈ ప్రస్థానం తృప్తినిచ్చిందన్నారు. 'సేవకులమే తప్ప పాలకులం కాదన్న మాట నిలబెట్టుకుంటూ.. పాలనను ప్రజలకు చేరువ చేస్తూ..

(మిగతా 5లో..)



# 2024 - 2025 స్నేహ క్లబ్ నూతన కమిటీ నియామకం

విశాఖపట్నం (ప్రజాపాలన ప్రతినిధి) : గత కొన్నేళ్లుగా దేశ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అత్యంత చేరువైన స్నేహ క్లబ్ నూతన కమిటీ 2024 - 2025 నియామకం ఆదివారం విశాఖపట్నం స్నేహ క్లబ్ ఆఫీస్ లో ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు ఐ ఆర్ (ఎస్ వి ఆర్ ఎస్ )ఆధ్వర్యంలో జరిగింది. స్నేహ క్లబ్ ప్రెసిడెంట్ గా కే వీ లు ఎన్నికయ్యారు. జనరల్ సెక్రెటరీగా %దీ%. అప్పారావు, ట్రెజరర్ గా ఏ. పున్నారావు నియమితులయ్యారు. వైస్ ప్రెసిడెంట్స్ గా మాటూరి శ్రీనివాసరావు, ఎన్ సంధ్య, డాక్టర్ అంబేద్కర్, అశోక్ ,జాయింట్ సెక్రటరీస్ గా జె సీ ప్రకాష్ మధుర, కే ప్రసాదరావు , ఈసీ మెంబర్లుగా టి వి శ్రయేశ్వర రావు,ఎస్ జార్జి విక్టర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నియమించబడిన కమిటీ చైర్మన్ కటికల శివ భాగ్య రావు కి ధన్యవాదాలు తెలిపారు. అంతేకాక





తమపై ఉంచిన బాధ్యతలను అత్యంత సమర్ధవంతంగా తమ విధులు నిర్వహిస్తామని , శక్తి వంచన లేకుండా మాకు ఇచ్చినటువంటి బాధ్యతలను నెరవేరుస్తూ పదవులకు వన్నెతెస్తామని ప్రతిజ్ఞ చేశారు .ఈ కార్యక్రమంలో స్నేహ సంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జిల్లాల పునర్విభజనపై
# జ్యుడీషియల్ విచారణ..!

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదలు సంక్షేమంపై దృష్టి పెట్టారు. గతంలో జరిగిన అక్రమాలను ప్రజల ముందు ఉంచుతామని శ్వేత పత్రం విడుదల చేశారు. ప్రస్తుతం రెండు గ్యారెంటీలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. అయితే తాజాగా మరో కీలక అంశంపై కూడా చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలు, మండలాలపై పునర్విచారణ చేస్తామన్నారు. గతంలో ఏర్పాటు చేసిన విధానంపై మరో సారి ఆలోచించాలన్నారు. ప్రస్తుతం తెలంగాణలో ఉన్న 33 జిల్లాల పేర్లు చెప్పలేని పరిస్థితిలో ఉందన్నారు. ఇప్పుడు ఒక్కో జిల్లాలో మూడు నాలుగు జెడ్పీటీసీలు ఉన్నాయని.. వీళ్లు సమావేశం ఏర్పాటు చేస్తే ఒకరికొకరు ముఖాలు చూసుకోవడం తప్ప ఏమీ చేయటం లేదని అన్నారు. తెలంగాణలో ఒక ఎంపీ నియోజకవర్గ పరిధిలో 7 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయని అవి కూడా మూడు నాలుగు జిల్లాలకు విస్తరించినట్లు తెలిపారు. గెలిచిన ఎంపీ అభ్యర్థి నియోజకవర్గానికి ఏమైనా చేయాలంటే ఆ మూడు జిల్లాల కలెక్టర్లను, పోలీసు ఉన్నతాధికారులను, ఇతర జిల్లాల ముఖ్య అధికారులను పిలిచి సమావేశం ఏర్పాటు చేయాల్సి వస్తోందని వివరించారు. ఇప్పుడున్న 33 జిల్లాల పేర్లు గుర్తు పెట్టుకోవడం



కూడా చాల కష్టంగా ఉందన్నారు. ఏ నియోజకవర్గం ఏ జిల్లా పరిధిలోకి వస్తుందో చెప్పడం సాధ్యం కాదన్నారు. అందుకే జిల్లాల మండలాల విభజనపై మరోసారి జ్యుడీషియల్ విచారణ వేసి పునర్విచారణ జరుపుతామన్నారు. ఇందుకోసం సుప్రీం కోర్టు లేదా హైకోర్టు జడ్జితో కమిషన్ వేస్తామన్నారు. తద్వారా వచ్చిన నివేదిక అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ అంశంపై వచ్చే బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీలో చర్చించి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

# లోక్‌సభ ఎన్నికలకు మోడీ రెడీ..



న్యూఢిల్లీ : ఈ ఏడాది ఎప్రిల్ లేదా మే నెలల్లో జరిగే సార్వత్రిక ఎన్నికల ప్రచార సంరంభం ఆరంభం అవుతోంది ఈ నెల 13వ తేదీ న ప్రధాని నరేంద్రమోడీ లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నట్లు స్పష్టం అయింది. బీహార్‌లో జరిగే బహిరంగ సభతో బిజెపి, మిత్రపక్షాల ఎన్‌డిఎ తరపున మోడీ సభ జరుగుతుంది. ఈ నెలలోనే అయోధ్యలో రామాలయ ప్రాణప్రతిష్ట ఘట్టం జరుగుతుంది. ఇప్పటికే సంబంధిత అంశం ద్వారా అత్యధిక సంఖ్యలో జనం మద్దతు కూడగట్టుకోవాలని, ఓట్లశాతం పెంచుకుని, సీట్ల కనీసం 400 వరకూ పొందాల్సి ఉందని మోడీ, అమిత్ షాలు పార్టీ శ్రేణులకు పిలుపు నిస్తూ వస్తున్నారు. ప్రతిపక్షం సంఘటితం కాదని, సీట్ల సర్దుబాట్ల వ్యవహారం ఇండియా కూటమికి చిక్కులుతెచ్చిపెడుతుందని బిజెపి ఆశిస్తోంది. అయితే విపక్షాల బలహీనత విషయం గురించి ఆలోచించకుండా , తమకు ఉన్న బలం గురించి ప్రజలలో ప్రచారం ఉధృతి సాగించాలని మోడీ భావిస్తున్నారు. విపక్షాల తరపున కూటమి ఏర్పాటుకు జెడియూ నేత , సిఎం నితీశ్ కుమార్ సారధ్యం వహించడంతో దీనికి ప్రతిగా బీహార్ నుంచే బిజెపి ప్రచార యాత్రలకు మోడీ, అమిత్ షాలు వ్యూహరచనకు దిగారని వెల్లడైంది. ఇందులో భాగంగానే ఈ నెల 13 తేదీన మోడీ బహిరంగ సభలకు విస్తృత ఏర్పాట్లు జరిగాయి. బేగూసరాయ్, ఔరంగాబాద్ , బేతియాలలో మోడీ సభలు ఖరారు అయ్యాయి. రాష్ట్రంలో 40 ఎంపి సీట్లను బిజెపి టార్గెట్ చేసుకుంది. బిజెపి అధ్యక్షులు జెపి నడ్డా, అమిత్ షా కూడా వరుసగా ఆ తరువాత బీహార్‌లో విస్తృతంగా పర్యటిస్తారని, పలు చోట్ల బహిరంగ సభలు, రోడ్ షోలు ఏర్పాటు అవుతాయని పార్టీ వర్గాలు తెలిపాయి.

# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పరామర్శించిన మాజీ గవర్నర్ నరసింహన్ దంపతులు

హైదరాబాద్: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కే చంద్రశేఖర్‌రావును రాష్ట్ర మాజీ గవర్నర్ నరసింహన్ దంపతులు పరామర్శించారు. ఆదివారం మధ్యాహ్నం నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి చేరుకున్న నరసింహన్ దంపతులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వాగతం పలికారు. అనంతరం కేసీఆర్‌ను పరామర్శించిన నరసింహన్ దంపతులు.. ఆ తర్వాత బీఆర్ఎస్ అధినేత కుటుంబంతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.కాగా, కేసీఆర్ గత నెలలో బాత్రూమ్‌లో జారిపడటంతో తుంటి ఎముక విరిగింది.

(మిగతా 5లో..)



SNEHA MACS
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA CLUB
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
SNEHA GROUP OF ORGANISATIONS 23 YEARS CELEBRATIONS

BENEFITS
- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

*షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696
చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682
పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

# యువత.. దేశ భవిత..

ఏ దేశానికైనా శక్తివంతమైన యువత పెట్టనికోట. ప్రపంచంలోనే అత్యధిక యువత ఉన్న దేశం మనది. మన దేశానికి ఇదే అతిపెద్ద వనరు. యువత బాగుంటే దేశం బాగుంటుంది. యువత ప్రగతిపథంలో దూసుకెళ్తే దేశం అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలబడుతుంది. 'ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరం. నా నమ్మకం, ఆశ అంతా యువతపైనే' అని స్వామి వివేకానంద అన్నట్లుగా సమాజ అభ్యుదయానికి యువత సంకల్పం తీసుకోవాలి. ఈ నెల 12 ''జాతీయ యువజన దినోత్సవం'' సందర్భంగా ఈ ప్రత్యేక కథనం.



మానవ సమాజం నిరంతరం ప్రవహించే జీవనది. ఆదిమవ్యవస్థ నుంచి ఆధునిక సోషలిస్ట సమాజం వరకూ వివిధ దశలుగా సాగుతూనే వుంది. వ్యక్తులు వస్తుంటారు.. పోతుంటారు. కానీ, మానవుడు కొనసాగుతూనే వుంటాడు. మానవజాతికి సుదీర్ఘ చరిత్ర వుంది. పుట్టింది మొదలు చనిపోయే వరకూ మనిషి నిరంతరం పరిణామం చెందుతూనే వుంటాడు. ఒక తరానికి ఇంకొక తరానికి మధ్య మార్పు జరుగుతూ వుంటుంది. ముందు తరాలకన్నా తర్వాతి తరాలు మరొక అడుగు ముందుకేస్తుంటాయి. ఈ క్రమంలో పాత విలువలు, సాంప్రదాయాలను దాటుకొని, కొత్తదనం వైపు యువత పరుగులు పెడుతుంది. ఈ మార్పు కాలప్రవాహంలో ఒక భాగం. ఏ విలువా స్థిరంగా పాతుకొని వుండదు. అయితే, ఈ మార్పును అర్థం చేసుకోవడానికి చారిత్రక పరిశీలన, శాస్త్రీయ దృష్టి, సామాజిక దృక్పథం అవసరం. సామాజిక శాస్త్రవేత్తల అధ్యయనం ప్రకారం మనిషి జీవితం ఐదు దశలుగా సాగుతుంది. ఆ ఐదు దశల్లో అత్యంత విలువైనది యవ్వనదశ. 15-35 ఏళ్ల మధ్య వయస్సుగల వారిని యువజనులుగా పరిగణిస్తారు. ఇది చురుగ్గా, సృజనాత్మకంగా వుండే దశ. వర్గ, వర్ణ, లింగ భేదం లేకుండా, పేదలు, ధనవంతులన్న తేడా లేకుండా వీరందరూ ఒక సాంఘిక సమూహం. ఇంటిలోనైనా, వీధిలోనైనా ఉరకలెత్తే సమూహం యువతరం. సందడికైనా, సాహసానికైనా ముందు నిలిచే సందోహం యువతరం. వాహనానికి ఇంధనం ఎలాగో దేశానికి యువతరం అలాగ. దేహానికి రుధిరం ఎలాగో సమాజానికి నవతరం అలాగ. ఎక్కడైనా, ఎప్పుడైనా దేన్నయినా శోధించి.. సాధించి, అధిగమించి.. అధిరోహించి విజయ పతాకాన్ని ఎగరేయడం యువతరానికి సహజ సిద్ధంగానే సమకూరే విద్య. దానికి సరైన నైపుణ్యమూ, సహకారమూ, లక్ష్యమూ జోడించగలిగితే- ఆ విజయాన్ని ఆపడం ఎవరి తరమూ కాదు. అదేసమయంలో అలా 'పట్టించుకోనివ్వని' విధంగా ఎన్నో ప్రతికూల ప్రభావాలూ స్వారీ చేస్తుంటాయి. 'ఇవాళ్టి యువతను బట్టే.. రేపటి భవిష్యత్తు ఉంటుంది' అంటారు విల్లీ స్టార్గెల్. 'నేటి బాలలే రేపటి పౌరులు'గా, దేశభవితకు పునాదిరాళ్లుగా ఎదగాలంటే ఎలాంటి యువతరం ఈ దేశానికి అవసరం? నేటి యువతరం ఎలా ఎదుగుతోంది? అన్నది పరిశీలించాల్సిన అవసరం వుంది.

**మనం ఎక్కడున్నాం.. అంటే?..**

చరిత్రలో అయినా, సమాజంలోనైనా యువత పాత్ర ఎంతో కీలకం. ఏ ఉద్యమం విజయవంతం కావాలన్నా, ఏ ప్రాజెక్టు ఫలవంతం అవ్వాలన్నా వారి క్రియాశీలత ప్రధానం. అందుకనే వందేళ్ల క్రితం వివేకానందుడు ప్రత్యేకించి యువతరాన్ని మేల్కొలిపే ఉద్యమం చేపట్టాడు. యువతరం పూనుకుంటే దేశాన్ని ముందుకు నడిపించవొచ్చని స్పష్టం చేశాడు. 'ప్రశ్న ఆయుధం కావాలి. ప్రతి దానికీ తలూపటం కాదు, తర్కించాలి. హేతుబద్ధంగా లేని దేనినీ నమ్మక్కర్లేదు' అని చాటిచెప్పాడు. కానీ, ఇన్నేళ్ల తరువాత వెనక్కి తిరిగి చూస్తే.. మనం ఎక్కడ ఉన్నాం?

ప్రపంచ దేశాలన్నింటి కన్నా అత్యధిక యువ జనాభా వున్న దేశం భారత్. ప్రపంచంలో 180 కోట్ల యువజనులు ఉంటే- అందులో 28 శాతం మన యువతే! మన దేశంలో ఇప్పుడు సగటు వయసు 29 ఏళ్లు. అంటే భారత్ నవనవలాడుతున్న ఒక యువజన దేశం. మరి వుండాల్సినంత ఉత్తేజంతో.. ఉత్సాహాలతో మన యువతరం ఉందా? అంటే ప్రశ్నార్థకమే. అధికారిక లెక్క ప్రకారం- దేశంలోని 30 శాతం మంది యువతకు ఉద్యోగం కానీ, ఉపాధి కానీ లేదు. ఈ విషయంలో మనం శ్రీలంక, నేపాల్ కన్నా వెనకబడి వున్నాం. సంఖ్య రీత్యా ప్రపంచ జనాభాలో రెండోస్థానంలో వున్న మనం.. ఆ యువశక్తిని పనికి ఉపయోగించుకోవటంలో 103వ స్థానం. యువతరం అంటే కేవలం ఓట్లు కాదు, వనరులు కూడా. ఫలితమూ, ప్రయోజనమూ, ఉత్పాదకత ఉన్న రంగాల్లో యువత నిమగ్నమై ఉండాలన్న మన స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి.. ఆచరణలో అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. చదువులు, సాంకేతికత పెరిగేకొద్దీ ఉత్పాదక రంగాల్లో యువత భాగస్వాములు కావాలి. కానీ, నేడు అందుకు భిన్నమైన దృశ్యం కనిపిస్తోంది. సాంకేతిక విప్లవాన్ని వినియోగించుకొని అజ్ఞానపు సామ్రాజ్యం పెచ్చరిల్లుతోంది. 'ఎల్ల లోకము ఒక్క ఇల్లై..' విలసిల్లాలని అభిలషించిన గురజాడ వంటి మహాకవుల మాట ఇప్పుడు.. కుల, మత, ప్రాంత విభేదాల దొంతర్ల మోతలో పొల్లుపోతోంది. యువశక్తి దేశ సర్వతోముఖాభివృద్ధికి, శాస్త్రీయ పురోగమనానికి, సమభావన, సౌభ్రాతృత్వం విలసిల్లే దిశగా దోహదపడాలి. 'ఓ తరం గొప్పదవుతుంది. అది మీ తరమే కావొచ్చు. మీ గొప్పదనాన్ని వికసింపనివ్వండి' అంటారు నెల్సన్ మండేలా. నవీన పథంలోకి దేశాన్ని మళ్లించటానికి ఉపయోగపడాలి. అది ఈ తరమే కావొచ్చు.

**ఉపాధి.. ఉద్యమాలు..**

యువతరం దేశానికి ఇంధనం. ప్రగతికి రథచక్రం. చరిత్రలో ఏ మార్పు సంభవించినా అది ఉరకలెత్తే యువత వల్లే సాధ్యం. అలాంటి యువశక్తి నిర్వీర్యమౌతుందన్నది నిష్ఠురసత్యం. దేశంలో దాదాపు 16 శాతం నిరుద్యోగం ఉంది. సామర్థ్యం ఉన్నప్పటికీ చదువుకు తగ్గ ఉద్యోగాలులేక నానా తిప్పలూ పడాల్సి వస్తోంది. పెద్దపెద్ద ప్యాకేజీల గురించి వార్తలు వస్తున్నా.. నిజానికి అలాంటి వేతనాలు పొందుతున్న వారి సంఖ్య మూడు శాతానికి మించలేదు. ఎక్కువ ఉద్యోగ అవకాశాలు లభిస్తున్న సాఫ్ట్‌వేర్ వంటి రంగాల్లో వనిఒత్తిడి, వనిగంటలు దారుణంగా ఉంటున్నాయి. ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో, వచ్చే వేతనంలో ఎంత కోత పడుతుందో అర్థంకాక సీనియర్లను సైతం భయం వెంటాడుతోంది. ఇలాంటి సమస్యలపై 150 ఏళ్ల క్రితమే సాధారణ కార్మికులు సంఘటితమై పోరాడారు. చాలా సదుపాయాలు సాధించుకున్నారు. ఇప్పుడు ప్రశ్నించే గొంతులను రాజ్యం నియంతృత్వంగా అణచివేస్తోంది. నయా ఉదారవాద విధానాలు అమల్లోకి వచ్చిన తర్వాత ఈ దోపిడీ మరింత పెరిగింది. ఈ మధ్యకాలంలో అమెరికా, ఫ్రాన్స్, ఐరోపా దేశాల్లోని యువత తమ హక్కుల కోసం రోడ్లమీదకి వస్తున్నారు. నిరసనల ప్రవాహమవుతున్నారు. 'యువతరం శిరమెత్తితే.. నవతరం గళమిప్పితే/ లోకమే మారిపోదా.. చీకటే మాసిపోదా?' అన్న కవి ఆశాభావం వృథా పోకుండా.. మన దేశంలోనూ నిరుద్యోగ యువత గళం విప్పాలి. దేశ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి.

**పెరుగుతున్న అసంతృప్తి**

దేశ ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల.. దశ, దిశలను అభివృద్ధి వైపు నడిపించాల్సిన బాధ్యత యువతపైనే ఉంది. అటువంటి యువతను మతోన్మాదం వైపు, కులోన్మాదం వైపు.. ఉగ్రవాదం వైపు నడిపిస్తూ.. తప్పుడు వాగ్దానాలతో పాలక వర్గాలు తమ పబ్బం గడుపుకుంటున్నాయి. యువతరం శక్తిసామర్థ్యాలను నిర్వీర్యం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా యువతరంలో పెరుగుతోన్న అసంతృప్తిని ఇటీవల ఒక మీడియా రిపోర్ట్ తెరపైకి తెచ్చింది. 'రాబోయే రోజుల్లో/ నెలల్లో పెద్ద ఎత్తున వచ్చే తిరుగుబాట్లలో మీరు చురుగ్గా పాల్గొంటారా..?' అనే ప్రశ్నను 35 దేశాల్లోని 18-34 ఏళ్ల మధ్య వయస్కులైన సుమారు 5,80,000 మందిని అడిగితే.. 'పాల్గొంటాం..!' అని సగం మందికి పైగా చెప్పారట. దీన్నిబట్టి యువతలో ఎంత అసంతృప్తి దాగుందో అర్థం చేసుకోవచ్చు. ఇందుకు మన దేశమేమీ అతీతం కాదు. చదవడానికి సీట్లు రాక, చేయడానికి ఉద్యోగం లేక రగిలిపోతున్న యువతరం పాలకవర్గాల కుటిలనీతిని గుర్తించాలి. 'క్షణము గడిచిన దాని వెన్కకు మరల్ప సాధ్యమే మానవున కిలాచక్రమందు' అంటారు గుర్రం జాషువ. మన చుట్టూ జరుగుతోన్న వాస్తవ పరిస్థితులను గుర్తించడంలో ఏమాత్రం ఏమరుపాటు వహించినా ఒక తరం అభివృద్ధి ప్రమాదంలో పడుతుంది. యువశక్తి దేశాభ్యుదయానికి జీవనాడి. ఆ తరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా వుంది. దేశం కోసం తమ జీవితాలను తృణప్రాయంగా అర్పించిన భగత్‌సింగ్ లాంటి మహనీయుల త్యాగాలను అందుకోవాలి. స్వాతంత్ర్యం కోసం వారు చిందించిన నెత్తుటి ధారలను గుండెలకు అదుముకోవాలి. మనకు కావాల్సింది కేవలం రాజకీయ స్వాతంత్ర్యమే కాదు.. కోట్లాది భారతీయులు కలలుగన్న ఆర్థిక స్వాతంత్ర్యం కూడా. కుల మతాల వివక్షలేని సామాజిక న్యాయం కావాలి. రైతన్నలు పస్తులుండని స్వర్ణయుగం రావాలి. వరకట్న దురాచారం, లైంగిక దాడులు, అవినీతి, దోపిడీలకు ఆస్కారంలేని సమసమాజం కావాలి. అలాంటి మరో ప్రపంచం.. సరికొత్త నవయుగం.. యువతతోనే సాధ్యం.

**పొంతనలేని మాటలు, చేతలు..**

ఎన్నికల హామీలు, రాజకీయ పార్టీల ప్రచారాలలోని వాస్తవాలను యువత అవగతం చేసుకోవాలి. పొంతలేని, ఆచరణ సాధ్యంకాని వారి మాటలు, చేతలను అర్థం చేసుకోవాలి. వాస్తవాలను బేరీజు వేసుకోవాలి. మతము-కార్పొరేట్ల కలయిక దేశానికి హానికరం. వారే ఇప్పుడు దేశాన్ని నడిపిస్తున్నారు. వీరి కబంధ హస్తాల్లో చిక్కుకొని దళిత, గిరిజన బలహీన వర్గాల ప్రజలు విలవిల్లాడుతున్నారు. ఈ వర్గాలకు చెందాల్సిన దేశ సంపదను, ప్రకృతి వనరులను ఒకరిద్దరికే దోచిపెడుతున్నారు. యువశక్తిని నిర్వీర్యం చేయడం ద్వారా రాజకీయాలంటే విముఖత చూపేలా వారిని దూరం పెట్టేస్తున్నారు. మాకెందుకొచ్చిన రాజకీయాలు అని యువత అనుకోవడం వల్లనే అనర్హులు, సంఘవ్యతిరేక శక్తులు రాజకీయాల్లోకి వస్తున్నారు. దేశాన్ని ప్రజలను దోచుకుంటున్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను సమూలంగా నాశనం చేస్తున్నారు. అవినీతి భ్రష్ట రాజకీయాలను ప్రక్షాళన చేయాలంటే.. యువత రాజకీయాల్లోకి రావాలి. రాజకీయాలకు కొత్త రక్తాన్ని ఎక్కించాలి. నవ యవ్వనంతో తొణికిసలాడే సరికొత్త భారతాన్ని ఆవిష్కరించే శక్తి యువతరానికే వుంది. ఆ దిశగా యువతరం తమ మేధకు పదునుపెట్టాలి.

**యువరక్తం.. కవితత్వం..**

యువరక్తానికి.. విప్లవానికి, కవిత్వానికి.. గట్టి సంబంధం ఉంది. భగత్‌సింగ్, రాజ్‌గురు, చంద్రశేఖర్ ఆజాద్, రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి, బుద్ధుడు, శంకరాచార్య, స్వామి వివేకానంద వంటివారు యువకులుగా వున్నప్పుడే ప్రపంచంలో ఒక సుస్థిర స్థానం పొందారు. 'ఇంక్విలాబ్ జిందాబాద్' అని భగత్‌సింగ్ నినదించింది, దేశాన్ని కదిలించింది 23 ఏళ్ల యువకుడిగా ఉన్నప్పుడే. అల్లూరి సీతారామరాజు 'వందేమాతరం' అని విశాఖ మన్యాన్ని చైతన్యబాటలో కదిలించింది 24 ఏళ్ల వయస్సుకే. 'శీతకాలం కోత పెట్టగ/ కొరడు కట్టీ/ ఆకలేసీ కేకలేశానే' అనే కవితతో శ్రీశ్రీ 'జయభేరి' మోగించింది 23 ఏళ్ల వయస్సులోనే. 'పద్దెనిమిదేళ్లు దాటేస్తున్నా.. ఒక్క మంచి కవితా రాయలేదే' అని మహాకవి జాన్‌మిల్టన్ మధనపడిందీ లేలేత ప్రాయంలోనే. సాహిత్యంలో 'సర్రియలిజం' ప్రక్రియను ప్రవేశపెట్టిన ఝంఝామారుత ఫ్రెంచ్ కవి ఆర్థర్ రాంబో తన టీనేజ్‌లోనే రాయవలసిందంతా రాసేసి, 20వ ఏట రిటైర్ అయిపోయాడు. 80 ఏళ్ల వయస్సులో అమెరికా వెళ్ళిన ఇంగ్లీష్ కవి విలియమ్ వర్డ్స్‌వర్త్.. తన పద్యాలు చదువుతున్న కుర్రాళ్లను ఆపి, 'ఈ మధ్య రాసినవి చదవొద్దు. నా తొలి రోజుల్లో రాసినవి చదవండి. అవే నాకు ఇష్టం' అని సూచించాడట. టి.ఎస్. ఇలియట్ తన మాస్టర్ పీస్ అయిన 'ది వేస్ట్ ల్యాండ్' ను, జాన్‌కీట్స్ తన అత్యుత్తమమైన కవిత్వమంతా పాతికేళ్ల లోపే రాసేశారు. 'నూనూగు మీసాల నూత్న యవ్వనమున శాలివాహన సప్తశతి నుడివితి'నని శ్రీనాథుడే స్వయంగా రాసుకున్నాడు.

## కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాలకు నా మద్దతు ఉంటుంది

**కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, జనవరి 07, ( ప్రజాపాలన ) : కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాలకు నా మద్దతు ఉంటుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. గాజుల రామారం డివిజన్ వీనస్ రాక్స్ ఎంక్లేవ్ నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ను కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంక్షేమ సంఘము సభ్యుల పాత్ర కాలనీ అభివృద్ధిలో ఎంతో కీలకమన్నారు. కాలనీ అభివృద్ధిలో తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వీనస్ రాక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అద్యక్షులు వీ.సీ. వేమా రెడ్డి, ప్రధాన కార్యదర్శి కే. మురళీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కే.రాజేష్, సలహాదారులు పి. శివ రామ ప్రసాద్, డి.శంకర్ రెడ్డి, బి. మధు, సంయుక్త కార్యదర్శులు వి.బాల నాగ దుర్గా ప్రసాద్, కోశాధికారి ఏ.అరవింద్, సభ్యులు రేణుకా రెడ్డి, పాండు రంగా రెడ్డి, వెంకట రెడ్డి, కరుణాకర్, మహేష్, సతీష్, వెంకట్ రాములు, వంశీ క్రిష్ణ, విజయ్, శ్రీనివాస్, నాగయ్య, రంగనాథ్, శ్రీకాంత్, మధుసూధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐవరి స్మైల్ డెంటల్ కేర్ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



మేడిపల్లి, జనవరి 7 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ ప్రశాంత్ నగర్ రోడ్ నెంబర్ 1లో ఆదివారం ఐవరి స్మైల్ డెంటల్ కేర్ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దంత సంరక్షణ ఎంతో ముఖ్యమైనదని అన్నారు. ప్రతి వ్యక్తికి అందమైన పళ్ళు, పళ్లవరస ఎంతో ముఖ్యం. నవ్వితే ముత్యాలు రాలుతాయా అన్నంత అందంగా పండ్లను కాపాడుకోవాలని తెలిపారు. కొందరు సరైన శ్రద్ధ తీసుకోకపోవడం మూలం పండ్లు పాడైపోవడం, పుచ్చిపోవడం జరుగుతుంది. సరైన సమయంలో చికిత్స చేయించుకోకపోవడం వల్ల అనేక సమస్యలు ఎదుర్కొంటుంటారు. ముఖ్యంగా యువత పాన్, తంబాకు, గుట్కాలు తిని పళ్లను పాడుచేసుకుంటుంటారు. అలాంటి వారికి డెంటల్ ఆసుపత్రులు ఎంతో అవసరం. అలాగే పుట్టుకతో వచ్చే ఇబ్బందులు కూడా సరిచేసుకోవాలంటే డెంటల్ ఆసుపత్రులు కావాలి. వివిధ అనారోగ్య సమస్యల వల్ల ఎదురయ్యే దంత సమస్యలకు డెంటల్ ఆసుపత్రులు అవసరం. ఉప్పల్లో ఐవరీ స్మైల్ డెంటల్ కేర్ ఆసుపత్రి ప్రారంభించడం ఎంతో సంతోషంగా వుందని ఎమ్మెల్యే, కార్పొరేటర్ అన్నారు. ఆసుపత్రి ఏర్పాటు చేసిన డాక్టర్లు ఫణితేజ్ పద్మసోలాల, హరిత రాంబట్లలకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్. ఫణితేజ్, హరితలు మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్, డెంటల్ ఇన్‌ప్లాంట్, ఎక్స్‌ట్రాక్షన్, సర్జికల్ ఎక్స్‌ట్రాక్షన్, ఫ్లామ్ సర్వీసెస్, బ్లీచింగ్, కాస్మిటిక్ డెంటిస్ట్రీ, బ్రేసిస్, అలిగ్నెర్, రీస్టోరేషన్, డెంటల్ ఫిల్లింగ్, టూత్ జెవెల్ సదుపాయాలు, చికిత్సలు చేయబడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, పాపిరెడ్డి, డాక్టర్. చిత్తరంజన్, డాక్టర్. సిఎన్. శ్రీనివాస్, డాక్టర్. యుదిష్టర్, డాక్టర్. యూసఫ్ ఖురేషి, తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

**కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, జనవరి 07, ( ప్రజాపాలన ) : ప్రజలు అందించిన ఈ విజయంతో రానున్న రోజుల్లో మరింత వేగంగా కుత్బుల్లాపూర్ నియోజవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో అఖండ మెజారిటీతో తనను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆదివారం మొదటి రోజు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ కృతజ్ఞత యాత్ర చేపట్టారు. ఈ యాత్ర జీడిమెట్ల డివిజన్ లోని అంగడి పేట, మీనాక్షీ ఎస్టేట్స్, స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీ, జీడిమెట్ల విలేజ్, జయరాం నగర్, అయోధ్య నగర్ మీదుగా కుత్బుల్లాపూర్ గ్రామం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కు ఆయా కాలనీల వాసులు, సంక్షేమ సంఘాల నాయకులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో అఖండ మెజార్టీతో మునుపెన్నడూ లేని విధంగా అద్భుత విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజానీకానికి సదా కృతజ్ఞుడనై ఉంటానన్నారు. ఈ విజయం నా ఒక్కడి విజయం...కాదు ఇది కుత్బుల్లాపూర్ ప్రజల విజయమన్నారు. ప్రజల మద్దతుతో నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేరు రాష్ట్ర స్థాయిలో చిరస్థాయిగా నిలిచేలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భైరి అనిల్, కవిత, శ్రీను, డి.వినీత్, ముద్దాడి కృష్ణ, నరేందర్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, మీనాక్షీ ఎస్టేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చిన్న రాజేష్, కాలనీ వాసులు ప్రహ్లాద్, కల్పన, ఉదయ్ కుమార్, రామిరెడ్డి, వీరా రెడ్డి, భాను రెడ్డి, రజినీకాంత్ రెడ్డి, శేఖర్, ఆర్.కే.సింగ్, చైతన్య, స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీ వాసులు ప్రసాద్ గౌడ్, వర ప్రసాద్, మోహన్ రెడ్డి, స్థానికులు పద్మ, శ్యామల, దేవప్ప, అశోక్, శ్రీనివాస్, ఆనంద్ బాబు, బీరప్ప, బాలా చారి, కుమార్, హరి, జయరాం నగర్ అధ్యక్షులు మల్లేష్, ఉపాధ్యక్షులు బిక్షపతి, కాలనీ వాసులు యాది, ప్రేమ్, చంద్రయ్య, ఈశ్వర్, హరి, పెద్ది రాజు, స్వప్న, అయోధ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యేసు, కాలనీ వాసులు సోమనర్సయ్య, బాల్ రాజ్ గౌడ్, రాజ్ కుమార్,మల్లేష్ గౌడ్, లింగమయ్య, ఉమేష్ సింగ్, ప్రమోద్ సింగ్ డివిజన్ సీనియర్ నాయకులు కుంట సిద్ది రాములు, నరేందర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, ఎల్లా గౌడ్, కాలే నగేష్, బాల మల్లేష్, కాలే గణేష్, జైపాల్ గౌడ్, మహిళా నాయకురాలు ఇందిరా రెడ్డి, పద్మ, అరుణా రెడ్డి, శ్యామల, కల్పన, కవిత, పలు కాలనీలవాసులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



కుత్బుల్లాపూర్ , జనవరి 07, ( ప్రజాపాలన ) : 2024 ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని హ్యాట్రిక్ విజయం సాధించిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ను ఆదివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తంగా లక్ష్మారెడ్డి చింతల్ డివిజన్ భగత్సింగ్ నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి సత్యం , అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జెల్లా వెంకటేష్ , భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బీసు వెంకటేశం గౌడ్ లతో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భగత్ సింగ్ నగర్ లోని పెండింగ్ లో ఉన్నటువంటి సిసి రోడ్లు పనులను వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యను కోరడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ త్వరలో మీకు అన్ని విధాలు గా మీకు పనులు తొందరగా పూర్తి అయ్యేవిధంగా చేస్తానని హామీ ఇచ్చారు. ఎలాంటి సమస్యలైనా నా దృష్టికి తీసుకురావాలని సంక్షేమ సంఘం సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ నాయకులు జెల్ల హరి కుమార్, సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి ప్రేమ్ యాదవ్ , బి.ఆర్..ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిప్ప రమేష్ , ఇ శ్రీనివాసులు రెడ్డి , కే ఎల్లేష్ , బీసు మధు గౌడ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్ లో ముగ్గుల పోటీలు



మంచిర్యాల టౌన్, జనవరి 07, ప్రజాపాలన : మంచిర్యాల పురపాలక సంఘం పరిధిలోని 36 వ వార్డు ఇందిరానగర్ లో మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముకేశ్ గౌడ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ రంగుల ముగ్గులను వేశారు. ఈ ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి ఆయన బహుమతులు అందజేశారు. అనంతరం భోగి మంటలు వేసి సంక్రాంతి పండుగను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం కు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఏఎన్ఎంల వినతి పత్రం



మధిర రూరల్ జనవరి 7 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో డిప్యూటీ ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు ఔట్సోర్సింగ్ ఏఎన్ఎమ్ లు వినతి పత్రాన్ని ఈ రోజు మధిర ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు అందజేశారు. మెడికల్ డిపార్ట్మెంట్ లో 15 ఏళ్లు గా కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఏఎన్ఎం లు గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ను గత ప్రభుత్వం వరకు ఎవ్వరు పట్టించుకోక పోగ,సమాన వేతనం మరియు రెగ్యులరైజేషన్ గురించి ఏటువంటి హామీ లు కూడా ఎవ్వలేదు. ఈ ప్రభుత్వం లో అయిన రెగ్యులర్ చెయ్యమని మరియు థర్డ్ పార్టీ ఏజెన్సీల వల్ల నష్టం జరుగుతుందని ,వాటిని రద్దు చేసి ప్రతి నెలా 5 వ తేదీ లోపు జీతాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా వినతలతో కూడిన పత్రాన్ని డిప్యూటీ సీఎంకు ఏఎన్ఎంలు అందించారు.

## డిప్యూటీమల్లు భట్టి విక్రమార్కు దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ వైఎస్ చైర్మన్



మధిర జనవరి 7 ప్రజా పాలన ప్రతినిధి: డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కుని కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ దంపతులు మొండితోక లత జయకర్ శీలం విద్యాలత వెంకటరెడ్డి శుభాకాంక్షలు అభినందనలు తెలుపుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లు భట్టి విక్రమార్క దంపతులు నిండు ఆయుష్ తో ఆరోగ్యంతో ఉండాలని రానున్న రోజుల్లో నియోజవర్గ అభివృద్ధిలో మున్సిపాలిటీ అభివృద్ధిలో తీసుకొని వెళ్లాలని సూచించారు మున్సిపాలిటీలో రాజకీయ అన్ని పార్టీలు కలుపుకొని మధిర అభివృద్ధికి తోడ్పడాలని వారు తెలిపారు మల్లు భట్టి విక్రమార్క దంపతులు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు

# ఏం చేస్తారో?!

### గత ప్రభుత్వం మంజూరు చేసిన పనులపై అయోమయం!
### బిల్లులు మంజూరు కాక నిలిచిపోయిన పనులు
### కొత్త ప్రభుత్వం పూర్తి చేస్తుందా.. లేదా? అనిజోరుగా చర్చ
### ఎన్నికలకు ముందు పనులు మంజూరు చేసిన కేసీఆర్ ప్రభుత్వం
### పాత పనులను సమీక్షిస్తామంటున్న రేవంత్ సర్కార్



ఇబ్రహీంపట్నం, జనవరి 7:రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయి కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. కాగా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత ప్రభుత్వం వివిధ అభివృద్ధి పనులను గుర్తించింది. అయితే, వాటికి నిధులు విడుదల చేయకపోవడంతో కొన్ని పనులు ప్రారంభమే కాలేదు. మరికొన్ని మధ్యలోనే నిలిచిపోయాయి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సర్కారు అసెంబ్లీ ఎన్నికలకు ముందు హడావుడిగా పనులను మంజూరు చేసిందని, వాటిపై సమీక్ష చేస్తామని కొత్త ప్రభుత్వం చెబుతోంది. వీటిపై స్థానిక ఎమ్మెల్యే దృష్టి పెట్టారు. ఈ పరిస్థితుల్లో గత ప్రభుత్వం గుర్తించిన అభివృద్ధి పనులను ఈ సర్కారు పూర్తి చేస్తుందా.. లేదా? అన్న అయోమయం నియోజకవర్గ ప్రజల్లో నెలకొంది. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత ప్రభుత్వం వివిధ అభివృద్ధి పనులను గుర్తించింది. అయితే, వాటిలో చాలా వాటిని మంజూరు ఇవ్వలేదు. దీంతో కొన్ని పనులు ప్రారంభమే కాకపోగా.. మరికొన్ని మధ్యలో నిలిచాయి. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఈ పనులను ఏం చేస్తుందోనన్న అయోమయం స్థానికుల్లో నెలకొంది. అయితే, గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు చివరి రోజుల్లో మంజూరు చేసిన పనులకు సంబంధించి సమీక్ష నిర్వహించాలని రేవంత్రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది. గత ప్రభుత్వం ఎన్నికల ముందు వరకు కూడా అనేక పనులకు అధికారికంగా ప్రొసీడింగులు ఇచ్చింది. వీటిలో టెండర్లు పిలవాల్సినవి.. టెండర్లు పూర్తయి పనులు మొదలు పెట్టినవి, బిల్లులు మంజూరు గాక మధ్యలోనే ఆగిపోయినవి ఉన్నాయి. వీటిని పూర్తి చేయడానికి సుమారు రూ.441.70 కోట్ల వరకు ఖర్చు చేయాల్సి ఉంది. అయితే, వీటికి నిధులు మాత్రం మంజూరు కాలేదు. పాత సర్కారు ఇచ్చిన ప్రొసీడింగ్లలో ప్రధానంగా ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు సుందరీకరణ, బోటింగ్ సౌకర్యం, రెస్టారెంట్లు, బండ్ అభివృద్ధికి హెచ్ఎండీఏ నుండి రూ.18.90 కోట్లు మంజూరు చేస్తూ 2023 జూలై 7న ప్రొసీడింగ్ వెలువడింది. టెండర్ ప్రక్రియ పూర్తయి పనులు కూడా మొదలెట్టారు. కట్ట పొడవునా కొంతమేర పొదలను తొలగించారు. ఈ లోగా ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో పనులు నిలిపివేశారు. అలాగే ఇబ్రహీంపట్నం చౌరస్తా నుండి ఆక్టోపస్ వరకు రోడ్డు విస్తరణకు మున్సిపల్ పరిపాలన ప్టణాభివృద్ధి శాఖ నుండి 2022 జూలై 29న రూ.60 కోట్లు మంజూరయ్యాయి. ఒకసారి టెండర్ కూడా పిలిచారు. అలాగే ఇబ్రహీంపట్నంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం రూ.2.50 కోట్లు, నాగార్జునసాగర్ ప్రధాన రహదారి ఖానాపూర్ గేట్ నుండి నాగన్పల్లి రోడ్డు వరకు కృష్ణా పైప్లైన్, బైపాస్ రోడ్డు అభివృద్ధికి రూ.3.50 కోట్లు హెచ్ఎండీఏ నిధులు కేటాయిస్తూ 2023 నవంబరు 10న ప్రొసీడింగ్స్ జారీ చేశారు. అలాగే ఇంజాపూర్–మునగనూరు రోడ్డు విస్తరణకు రూ.24 కోట్లు, తొర్రూరు నుండి సాగర్ ప్రధాన రహదారి వరకు రోడ్డు విస్తరణకు రూ. 20 కోట్లు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ నుండి 2022 జూలై 9న జీవో నెం.510 వెలువడింది. అలాగే గౌరెల్లి – ప్రతాపసింగారం మధ్య మూసీనదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం 2022 జూలై 6న రూ.35 కోట్లకు సంబంధించి మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రొసీడింగ్స్ జారీ చేసింది. ఇది టెండర్ దశలోనే ఉంది. అలాగే విజయవాడ జాతీయ రహదారి నుండి బాటసింగారం వరకు బీటీ రోడ్డు రెన్యువల్కు హెచ్ఎండీఏ నుండి 2023 సెప్టెంబరు 10న రూ.3 కోట్లు మంజూరయ్యాయి. అలాగే బడంగ్పేట్ నుండి తుర్కయాంజాల్ వరకు రోడ్డు విస్తరణకు 2022 జూలై 29న మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ నుండి రూ.46 కోట్లు మంజూరయ్యాయి. అలాగే లష్కర్గూడ, ఇంజాపూర్, తొర్రూరు– మునగనూరుల మధ్య వరదలకు దెబ్బతిన్న రోడ్లు, హైలెవల్ బ్రిడ్జితోపాటు 7 పనులకు సంబంధించి ఆర్అండ్బీ నుండి 2023 నవంబరు 23న రూ.22.65 కోట్లు మంజూరీ ఇచ్చారు. అలాగే ముచ్చర్లకుంట తండా నుండి కొత్తపల్లి తండా వరకు రోడ్డు అభివృద్ధికిగిరిజన సంక్షేమ శాఖ 2023 డిసెంబరు 2న రూ.5.42 కోట్లు మంజూరీ ఇచ్చింది. ఇలా అనేక పనులకు గత ప్రభుత్వం జీవోలు విడుదల చేయగా వీటి పరిస్థితి ఏంటనేది స్పష్టత రావాల్సి ఉంది.

**పనులను కొనసాగించాలి : మంచిరెడ్డి కిషన్రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, ఇబ్రహీంపట్నం**

గత ప్రభుత్వంలో మంజూరైన అభివృద్ధి పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగించాలి. ప్రజల అవసరాలను గుర్తించే పనులు తీసుకున్నాం. వీటిలో కొన్ని ప్రగతిలో ఉన్నాయి. మరికొన్ని టెండర్ దశలో ఉండగా కొన్ని పనులకు సంబంధించి మంజూరీ ప్రొసీడింగులు కూడా వచ్చాయి. ఎన్నికల కోడ్ రావడంతో పనులు చేపట్టలేకపోయాం. ఈ పనుల విషయంలో అధికారులకు కూడా స్పష్టత ఉంది. కొత్తగా వచ్చిన ప్రభుత్వం ఈ పనులను రద్దు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. ఇది సరైంది కాదు.

**మంజూరైన పనులపై సమీక్ష చేస్తాం : మల్రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్యే, ఇబ్రహీంపట్నం**

గత ప్రభుత్వంలో ఎన్నికల ముందు మంజూరైన పనులపై సమీక్ష చేస్తాం. ప్రజలకు మేలు చేకూరే ముఖ్యమైన పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ చేపడతాం. ప్రగతిలో ఉన్న పనులను పూర్తి చేయిస్తాం. నిధులు మంజూరు చేయకుండా ఎన్నికల కోసమే కొన్ని పనులకు ప్రొసీడింగ్స్ ఇచ్చినట్లు తెలిసింది. త్వరలోనే అధికారులతో సమీక్షించి నిర్ణయం తీసుకుంటాం.

# గడువు ముగిసే.. అనుసంధానం ఆగె

### ఏబీపీఎస్ ద్వారా ఈజీఎస్ కూలీలకు డబ్బుల చెల్లింపు
### జాబ్ కార్డులు, ఆధార్ వివరాలు సరిపోక ఆలస్యం



జగిత్యాల, జనవరి 7: కేంద్రం ప్రవేశపెట్టిన ఆధార్ ఆధా రిత వ్యవస్థ ద్వారా కూలి పొందడానికి జిల్లాలో పలువురు కూలీలు అన ర్హులుగా మిగిలారు. గత నెల 31వ తేదీని ఆధార్ లింకు చేసుకోవడానికి చివరి తేదీగా కేంద్రం ప్రకటించినా కూలీలు పూర్తి స్థాయితో అనుసంధా నం చేసుకోలేకపోయారు. ఇక నుంచి కూలీలకు చెల్లింపులు వారు ఏ బ్యాంకుకు ఆధార్ లింకు చేసుకున్నారో ఆ బ్యాంకు ఖాతాకే జమ కాను న్నాయి. దీంతో ఏబీపీఎస్కు అనుసంధానం కాని వారంతా కూలి డబ్బులు పొందడం ఎలా అనే అయోమయంలో పడ్డారు.

**జిల్లాలో ఈజీఎస్ కూలీల సంఖ్య..**

జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో 1,51,026 మంది ఉపాధి హామీ కూలీ లున్నారు. ఇందులో ఇప్పటివరకు 1,51,003 మంది కూలీల ఆధార్ లింక్ పూర్తయ్యాయి. కూలీల బ్యాంకు ఖాతాకు 1,42,904 మంది లింక్ చేయడం పూర్తయింది. మిగిలిన కూలీలకు ఆధార్ లింక్ చేయడంతో పాటు బ్యాంకు ఖాతాను లింక్ చేయడం పూర్తి కావాల్సి ఉంది. పలువురు కూలీలు విదేశాలకు వెళ్లడం, ఇతర రాష్ట్రాల్లో ఉపాధి కోసం వెళ్లడం జాప్యానికి కారణంగా తయారయ్యాయి.

**ఏబీపీఎస్ ద్వారా చెల్లింపు...**

ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు వారు పనిచేసిన కూలి సొమ్మును చెల్లించడానికి కేంద్ర ప్రభుత్వం ఏబీపీఎస్ (ఆధార్ బేస్డ్ పే మెంట్ సిస్టం ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థ)ను ప్రవేశపెట్టింది. దీని ప్రకారం ఉపాధి హామీ సిబ్బంది, క్షేత్రసహాయ కులు కూలీల జాబ్ కార్డు కు ఆధార్ అనుసంధానం చేయాలి. దాన్ని కూలీలు తమకున్న బ్యాంకు ఖాతా లేదా పోస్టల్ బ్యాంకు ఖాతాకు అనుసంధానం (లింకు) చేసుకోవా లి. వివిధ కారణాలతో లింకు కాకపోవడం, లింకు అయినా ఎన్పీసీఐలో అధికారికంగా నమోదు కాకపోవడం వంటి కారణాలతో చాలా మంది కూ లీలకు ఏబీపీఎస్ ద్వారా కూలీ పొందడానికి అవకాశం కోల్పోవాల్సి వచ్చింది.

**ఆధార్ లింక్ ప్రక్రియ ఇలా...**

జిల్లాలో జాబ్ కార్డుదారుల ఆధార్ను ఉపాధి హామీ క్షేత్ర సహాయకు లు చాలా వరకు అనుసంధానించారు. 90 శాతం ఇలా జాబ్కార్డుకు ఆధా ర్ లింకయ్యాయి. 10 శాతం మంది జాబ్కార్డులు అను సంధానం కాలేదు. ఇక్కడ అనుసంధానమైన జాబ్కార్డులు, ఆధార్ లింకైన వన్నీ ఎన్పీసీఐ (నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా)లో ఆమోదం పొందితేనే కూలీల సొమ్ము వారి ఖాతాలో జమవుతాయి. ఇలా అనుసంధానమైనా ఆ మోదం లభించనివి సైతం ఉన్నాయి. అంటే వీరంతా వెంటనే తమ ఆ ధార్ను జాబ్ కార్డుతో లింకు చేయించుకుని అనంతరం బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేయించుకోవాలి. కూలీలు పోస్టాఫీసు లోని పోస్టల్ లేదా జాతీయ బ్యాంకుకు ఏదైనా తనకు ఇష్టమైన బ్యాంకు ఖాతాకు లింకు చేసుకోవాలి.

**గడువు పొడగిస్తే వంద శాతం పూర్తి చేస్తాం**
**– నరేశ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి**

ఉపాధి హామీ కూలీల జాబ్ కార్డులకు ఆధార్ అనుసంధానంతో పాటు బ్యాంకు ఖాతాలను సైతం లింక్ చేయడానికి గడువు గత నెలాఖరుతో ముగిసింది. కేంద్ర ప్రభుత్వం గడువు పొడగింపు యోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. గడువును పొడిగిస్తే వంద శాతం లింక్ చేసే పనులను పూర్తి చేస్తాము.

# ఇసుక అక్రమ రవాణాపై కొరఢా

### స్పెషల్ యాక్షన్టీం(సాట్)లతో తనిఖీలు
### ట్రాక్టర్ల సీజ్, డ్రైవర్, ఓనర్లపై కేసులు
### రూ.1,800 నుంచి రూ.3,500కు పెరిగిన ఇసుక ధర



కరీంనగర్ , జనవరి 7: ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై పోలీసులు కొరఢాఝులిపిస్తున్నారు. అక్రమ రవాణాను నియంత్రించి, ప్రభుత్వ ఇసుకరీచ్ల ద్వారా ఆదాయం పెంచే విధంగా పోలీస్కమిషనర్ అభిషేక్ మొహంతి ప్రత్యేకంగా స్పెషల్ యాక్షన్టీం(సాట్)లను రూపొందించారు. రెండు వారాల నుంచి కమి షనరేట్ వ్యాప్తంగా స్పెషల్ యాక్షన్టీంలు తనిఖీలను తీవ్రతరం చేశాయి. పోలీసు ఠాణాలకు సంబంధం లేకుండానే స్పెషల్టీంలు కమిషనరేట్ వ్యాప్తంగా ఇసుక వాహనాలను తనిఖీ చేస్తూ అనుమతిలేని ట్రాక్టర్, లారీ, టిప్పర్, ఇతర ఇసుక రవాణా వాహనాలన్నిటినీ సీజ్ చేస్తున్నారు. ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లపై ఇసుక దొంగతనం చేసినట్లు కేసులు నమోదు చేసి ట్రాక్టర్లను కోర్టులో డిపాజిట్ చేస్తున్నారు. ఇసుక దొంగతనం కేసులో సీజ్ అయిన ట్రాక్టర్ బయటకు కావాలంటే ట్రాక్టర్ విలువను ఆర్టీఏ ద్వారా నిర్ధారించకుని ఆ మేరకు 2 నుంచి 3 లక్షల పూచీకత్తు ఇస్తేనే ట్రాక్టర్కు కోర్టు రిలీజ్ ఆర్డర్ ఇస్తుం ది. కమిషనరేట్ వ్యాప్తంగా దాదాపు 10 స్పెషల్ యాక్షన్టీంలు ఇసుక అక్రమ రవాణాపై విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. డిసెంబరు నుంచి ఇప్పటి వరకు పోలీసుల తనిఖీలలో 40 వరకు ట్రాక్టర్లు పట్టుబడగా 28 కేసులు నమోదయ్యాయి.

**తగ్గిన ఆన్లైన్ బుకింగ్లు**

ఏడాది కాలంగా కరీంనగర్ శివారులోని బొమ్మకల్, ఇరుకుల్ల, చేగుర్తి, మొగ్ధుంపూర్, వల్లంపహాడ్, మొగ్ధుంపూర్, ఖాజీపూర్, రేణికుంట తదితర మానేరు వాగుల నుంచి ఇసుక అక్రమ రవాణా యదేచ్ఛగా నడిపించారు. దీంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన టీఎస్ఎండీసీ ఆధ్వర్యంలోని ఇసుక రీచ్లలో ‘మన ఇసుక వాహనం’ బుకింగ్లు ఘననీయంగా తగ్గిపోయాయి. జిల్లాలోని చేగుర్తి, బొమ్మకల్, శ్రీనివాసనగర్, ఖాజీపూర్, రామంచ, బిక్కవాగు, లింగాపూర్, తనుగుల, మల్లారెడ్డిపల్లి, ఊటూర్, చల్లూర్, ఇప్పలపల్లిలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 12 అధికారిక ఇసుక రీచ్లున్నాయి. ఈ రీచ్ల ద్వారా 2022 సంవత్సరంలో ఆన్లైన్లో 28 వేల బుకింగ్లు చేసుకోగా 2023 సంవత్సరంలో కేవలం 2 వేల బుకింగ్లు మాత్రమే వచ్చాయి. దీంతో ఇసుకరీచ్ల ద్వారా ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పడిపోయింది. దీనికి కారణం కొందరు ఇసుక రవాణాదారులు ముఠాగా ఏర్పడి ఎలాంటి అనుమతులు లేకుండా, కొందరు పెద్దల అండదండలతో వాగుల నుంచి అక్రమంగా ఇసుకను తోడేసి అమ్ముకుంటున్నారు. దీనిపై గనులు, భూగర్భశాఖ అధికారులు గుర్తించి పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిసింది. దీంతో ప్రత్యేక కార్యాచరణతో రంగంలోకి దిగిన సీపీ చర్యలకు ఉపక్రమించారు. ఇసుక అక్రమ రవాణాకు స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు పోలీసు, రెవెన్యూ, మైనింగ్ శాఖలకు చెంది న కొందరు సహాకారం అందిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతుండటంతో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

**పెరిగిన ఇసుక ధరలు**

రెండు వారాల క్రితం ట్రాక్టర్ ఇసుక ధర రూ.1800ల నుంచి రూ.2300 వరకు ఉండేది. పోలీసుల తనిఖీలు, ఇసుక ట్రాక్టర్లపై కేసులతో ఇసుక ధరను అమాంతంగా రూ.3500కు పెంచారు. టీఎస్ఎండీసీలో మన ఇసుక వాహనం ద్వారా బుక్ చేసుకున్నప్పటికీ దూరంను బట్టి రూ.2300ల నుంచి 3 వేల వరకు ధర ఉంటున్నది. వారం రోజుల పాటు ఆన్లైన్ బుకింగ్ లభించటం లేదు. ఇప్పటికే బుక్ అయిన ఇసుకకు ఒక్కో ట్రాక్టర్కు రోజుకు 3 ట్రిప్పులు వంతున వస్తున్నాయి. ఇసుక వాహనంలో కొద్ది ట్రాక్టర్లు మాత్రమే నమోదు చేసుకోవటంతో ఈ పరిస్థితి ఉంది. ఇసుక ధర పెరగడంతో నిర్మాణదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
సోమవారం 08, జనవరి 2024

## మన చదువులు మెరుగుపడేదెలా?

పురాతన ఇతిహాసాలైన రామాయణం, మహాభారతంలో ఆనాటి నుంచి ఉన్న భౌగోళిక చిత్రం గురించి సుస్పష్టంగా వివరించారు ఆ కవులు, రచయితలు. ప్రస్తుతం భారతదేశం పేరిట ఒక్క దేశంగా ఏర్పడిన ప్రాంతం విదేశీ దండయాత్రల ముందుదాకా అనేక రాజ్యాలుగా ఉండి వివిధ వంశాలకు చెందిన రాజుల పరిపాలనలో ఉన్నది. మొఘలులు, తర్వాత బ్రిటిష్ వారు పాలించిన కాలంలోనే ఈ ప్రాంతాలన్నీ ఒకే పరిపాలనలోకి వచ్చి ఒకే దేశంగా రూపుదిద్దుకున్నాయి. అయితే శతాబ్దాల కాలం వివిధ రాజ్యాలుగా ఉండి, ఇప్పుడు మనం రాష్ట్రాలుగా పిలుస్తున్న ఈ ప్రాంతాలన్నీ వారివారి సొంత భాష, సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు అనుసరించటంతో, ఈ రోజుకీ ఏ రెండు రాష్ట్రాలు ఒకేలా ఉండవు. ఒకే దేశంగా రూపుదిద్దుకున్న భారతదేశం అద్భుతమైన వైవిధ్యం కలిగి ఉంటుంది. మరి ఇటువంటి దేశానికి ఎటువంటి పాలకులు ఉండాలి? స్వతంత్ర దేశంగా ప్రకటితమైన భారతదేశం 1947 నుంచి ఈనాటిదాకా సరైన పాలన రుచి చూడలేదు. ఏ దేశమైనా ఆయా పౌరుల జీవన విధానం ప్రకారం విధానాలను తయారు చేసుకొని వాటిని అనుసరిస్తూ జీవిస్తే, ప్రజల సాంస్కృతిక, సామాజిక, వ్యక్తిగత జీవితం ఆనందదాయకమవుతుంది. దానికి సరైన విద్యావిధానం తోడైతే ఆ సమాజంలో మేధావులు తయారవుతారు. అంతర్జాతీయంగా ఖ్యాతి పొందుతారు. మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ కాలం నుంచి ఈ రోజుదాకా పైన చెప్పిన అంశాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా, తాము రూపొందించిన విధానాలను ప్రజల మీద రుద్దుతూ పరిపాలన సాగించారు అందరు ప్రధానులూ. కేంద్ర ప్రభుత్వాలు కూడా. ఈ అంశం అర్థం చేసుకోవటానికి ఒక్క ఉదాహరణ చూద్దాం! ప్రజల మేధస్సు వికసించటానికి విద్య ఒక్కటే మార్గం. సరైన విద్యా విధానం ద్వారానే ఒక జాతిని బలోపేతం చేయగలం. 1950 నుంచి కూడా ఏ విద్యావేత్త దేశీయ, స్థానిక అంశాలు పరిగణిస్తూ విధానాలు రూపొందించలేదు. నెహ్రూ విదేశాల్లో చదువుకొని, ఆ విద్యారంగ విధానాలకు ఆకర్షితుడై వాటిని మన విద్యారంగంలో జొప్పించాలని చూశారు కానీ, ఇక్కడి వైవిధ్యాల ప్రకారం విద్యారంగాన్ని రూపొందించాలని భావించలేదు. అసలు విద్య గరపటానికి అతి ముఖ్యమైన మాధ్యమం విషయంలోనే తప్పటడుగులు వేసినవారికి, ఇక ఉన్నత విద్య గురించి ఏం అర్థమవుతుంది? ప్రపంచంలో ఏ దేశంలోనైనా కనీసం 3 లేదా 4 భాషలు మాట్లాడేవారుంటారు. కానీ, ఒక్క భాష మాతృభాషగా కలిగినవారు 70 శాతం పైన ఉంటారు. మిగతావారు పుట్టినప్పటి నుంచి ఈ అత్యధికులు మాట్లాడే భాష మధ్య పెరుగుతారు కాబట్టి వారికి తమ మాతృభాషతో పాటు ఈ భాష కూడా వస్తుంది. అందుకే ప్రపంచ దేశాలన్నీ తమ జాతీయ భాషగా గుర్తించిన అత్యధికులు మాట్లాడే భాషనే తమ విద్యారంగంలో మాధ్యమంగా చేసుకుంటారు. విద్య పూర్తిచేశాక, అవసరమైన విదేశీ భాష–ఇంగ్లీషు వంటిది నేర్చుకొని ఉద్యోగ ఉపాధులు వెతుక్కుంటారు. అందుకే వారికి తమ భాష వస్తుంది, అవసరార్థం పట్టుదలగా నేర్చుకున్న ఇతర భాషా వస్తుంది. మరి మన విధానం చూడండి. భారతదేశంలో భాషల అవసరాన్ని గుర్తించినా, సరైన విధానం లేక ప్రాథమిక దశ నుంచీ చిన్న పిల్లలకు విద్య చాలా భారమవుతున్నది. దీనికి గల కారణాలు కనుక్కోవడం కష్టం కాదు. ఇతర దేశాల్లో ఒకటో తరగతిలో చేరి బోధనకు అలవాటుపడిన పిల్లలకు రెండో తరగతి నుంచి విజ్ఞాన, సామాజిక శాస్త్రాల్లో చిన్నచిన్న విషయాలు బోధిస్తారు. అవి కూడా ఆ పిల్లలకు, జీవితాలకు పనికివచ్చేవి. చిన్న చిన్న సైన్స్ ప్రయోగాలు, రోడ్డు క్రాస్ చేసేటప్పుడు పాటించాల్సిన భద్రతా విధానాలు వారి మాతృభాష ద్వారా, ఆచరణాత్మకంగా చేయిస్తూ బోధిస్తారు. అందుకే వారికి విద్య, బోధన, తాము నేర్చుకోవటం చాలా సరదాగా, ఉత్సాహంగా ఉంటుంది. ఇక మన దేశంలో ప్రాథమిక విద్యార్థుల పాట్లు చూద్దాం. ఇక్కడ 3 భాషలు– మాతృభాష, జాతీయ భాష హిందీ, అంతర్జాతీయ భాష ఇంగ్లీషు– ఒకటో తరగతి నుంచీ తప్పనిసరిగా నేర్చుకోవాలి. బాగానే ఉంది. ఎందుకంటే చిన్నపిల్లలు భాషలను త్వరగా నేర్చుకుంటారు గనుక. వీటికి తోడు ఒక లెక్కలు మాత్రం ఇంగ్లీషులో పెట్టి వారికి ప్రయోగాత్మకంగా నేర్పిస్తే బాగుంటుంది. కానీ, అది చేయరు. ఒకటో తరగతి నుంచి ఈ భాషలకు తోడు సైన్స్, సోషల్ స్టడీస్, జనరల్ నాలెడ్జి, ఇంకా మోరల్ సైన్స్ వంటివి రెండు, మూడు సబ్జెక్టులు తగిలిస్తారు. విదేశీ విద్యావేత్తలు ఈ విధానాన్ని చూసి నవ్వుతారు. భాషే సరిగా రానివాడికి సైన్స్, సోషల్ స్టడీస్ వంటి విషయాల ఆధారిత సబ్జెక్టు పెట్టకూడదని భాషావేత్తలు, మనోవైజ్ఞానిక శాస్త్రవేత్తలు, సామాజిక శాస్త్రవేత్తలు చెప్తారు. కనుక, మన దేశంలో ప్రాథమిక దశలో 3 భాషలు, లెక్కలు మాత్రం బోధించి, చిన్న పిల్లలకు ఆటలు, పాటలు, సంగీతం, నృత్యం, చిత్రకళ వంటివి నేర్పితే వారికి ఉత్సాహం పెరుగుతుంది. కళలు, భాషల ద్వారా భావనాశక్తి పెరుగుతుంది. విద్యార్థులకు ముఖ్యంగా నేర్పవలసిన నైపుణ్యాలు మన దేశ విద్యా విధానంలో అసలు కనపడవు. అవి– ఒక విషయాన్ని వివరించే నైపుణ్యం, విశ్లేషించే నైపుణ్యం, సృజనాత్మక, భావనాత్మకంగా ఆలోచించే విధానం. వీటిని మనం పూర్తిగా నిర్లక్ష్యం చేశాం. అందుకే పట్టభద్రులై మంచి మార్కులు తెచ్చుకున్న యువత కూడా ఇంటర్వ్యూలలో విఫలమవుతారు. టెక్నికల్ విషయాలు– తాము చదువుకున్నవి– చెప్పగలరు కానీ, 'నీ గురించి చెప్పు' అంటే తడబడతారు. ఎందుకంటే పుస్తక పాఠ్యాంశాల గురించి తప్ప వారు ఏమీ ఆలోచించలేరు. ఈ నైపుణ్యం కొరవడిన కారణంగానే ఇప్పుడు మానవ సంబంధాలు కూడా కుంచించుకుపోతున్నాయి. విద్యారంగంలో ఉన్న అనేక లోపాల్లో ఇదొక ముఖ్యమైన, చిన్నది మాత్రమే! ఇంకా అనేకం ఉన్నాయి. మరి ఈ వైవిధ్యభరితమైన దేశానికి, ప్రతి రాష్ట్రం తన అస్తిత్వాన్ని కాపాడుకుంటూ ప్రగతిపథంలో పయనించాలంటే మార్గం ఏమిటి? ప్రజలందరూ ఇప్పటిదాకా పాలించిన రెండు జాతీయపార్టీలను విస్మరించి, తమ ప్రాంతీయత అర్థం చేసుకునే పార్టీని ప్రతి రాష్ట్రంలో ఎన్నుకోవాలి. వివిధ పార్టీలు కలిసి కేంద్రంలో పాలన చేపట్టాలి. అమెరికాలో ఉన్నట్టు ఆ స్థానిక ప్రజల సంస్కృతిని బట్టి ప్రతి రాష్ట్రానికి ఒక రాజ్యాంగం రూపొందించుకోవాలి. విద్యావిధానం దగ్గరి నుంచి, నీటిపారుదల, గనులు మొదలైన అన్నిరంగాల మీద ఆ రాష్ట్రానికే అధికారం ఉండాలి. ఎన్నికై కేంద్ర ప్రభుత్వంలో పాలుపంచుకున్న ప్రతి రాష్ట్రం ఇతర రాష్ట్రాల వైవిధ్యాన్ని గౌరవించి నిలబెట్టాలి. అన్ని రాష్ట్రాలు తమ ఆదాయంలోంచి 10 శాతం ఈ కేంద్ర ప్రభుత్వానికే ఇవ్వాలి.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# అన్ని వ్యవస్థలు అదానీ వైపే!



సుప్రీంకోర్టు తీర్పు కారణంగా అయోధ్యలో కేంద్ర ప్రభుత్వ కార్యక్రమంలా రామమందిర ప్రాణ ప్రతిష్ట 22న జరగబోతున్నది. మధుర, కాశీ మందిరాల వివాదాలను కూడా తిరగదోడే న్యాయ ప్రక్రియ పూర్తయిపోయింది. క్రోనీ కార్పొరేట్ సామ్రాజ్యాధినేత గౌతమ్ అదానీ గ్రూపు అక్రమాలపై అంతర్జాతీయ స్థాయిలో వచ్చిన ఫిర్యాదుల కేసును సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఆ తీర్పు వచ్చిన మరుసటి రోజునే మార్కెట్ నియంత్రణాధికార సంస్థ సెబీ (సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా) నిబంధనలు మార్చింది. పైకి విడివిడిగా కనిపించే ఈ పరిణామ క్రమం వెనక వున్న వ్యవస్థాగతమైన లింకేమిటో తెలియాలంటే న్యాయం అన్నదాని గురించి కారల్ మార్క్స్ ప్రసిద్ధ వాక్యాలు గుర్తు చేసుకోవలసి వుంటుంది. 'చట్టం వ్యవస్థపై ఆధారపడి వుంటుంది గానీ వ్యవస్థ చట్టంపై ఆధారపడి వుండదు.' 'మత రాజ్య వ్యవస్థలో దైవ దూషణ అన్నిటి కంటే పెద్ద నేరంగా వుంటుంది. రాచరికంలో రాజద్రోహానికి అత్యధిక శిక్ష. వర్గ సమాజంలో ప్రైవేటు ఆస్తికి భంగం కలిగించే చర్య అనుమతించబడదు.' 45 ఏళ్ల కిందట ఆంధ్రా యూనివర్సిటీ ప్రసంగంలో ఈ వాక్యాలను ఉటంకించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చిన్నపరెడ్డి దాన్ని వివరించడానికి మూడు ఉదాహరణలివి. విచిత్రంగా ఇప్పుడు భారత దేశంలో ఈ మూడు లక్షణాలు కలిసి కనిపిస్తున్నాయి. గుళ్లూ గోపురాల వివాదాలు, రాజద్రోహ కేసులు, బడా ఆశ్రిత పెట్టుబడిదారులను కాపాడే మార్కెట్ శాసనాలు ఏక కాలంలో అమలవుతున్నాయి.

### అదానీ అనుబంధం, హిండెన్‌బర్గ్ పరిశోధన

నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన నాటి నుంచి కేంద్రం వత్తాసుతోనే దేశ విదేశాల్లో అదానీ గ్రూపు చెలరేగిపోవడం అందరికీ తెలిసిన విషయమే. ప్రభుత్వ సంస్థల ఆస్తులు, కాంట్రాక్టులు దానికే వెళ్లేలా చేయడంలో బిజెపి ప్రభుత్వ పాత్ర చాలా సార్లు వెల్లడైంది. ఆస్ట్రేలియా, శ్రీలంక వంటి దేశాల్లోనూ అదానీ గ్రూపు తరపున మోడీ సిఫార్సులు చేసినట్టు ఆ దేశాల నేతలే వెల్లడించారు. ఎ.పి లో గంగవరం, కృష్ణపట్నం వంటి రేవులతో సహా, భోగాపురం ఎయిర్‌పోర్ట్ సహా అనేక ఆస్తులు, టెంటర్లు వారికే దక్కాయి. మరోవైపున స్టాక్ మార్కెట్‌లో అదానీ గ్రూపు షేర్ల రేట్లు విపరీతంగా పెరిగిపోతూ వచ్చాయి. అతి పెద్ద కార్పొరేట్‌గా అంబానీల స్థానంలో అదానీ అవతరిస్తున్నట్టు కనిపించింది. అటు అదానీ ఇటు అంబానీ మధ్యలో ప్రధాని అనేది నానుడిగా మారింది. అంబానీలు అన్ని ప్రభుత్వాల్లోనూ చక్రం తిప్పినా మోడీ హయాంలో ఆయన ఇష్టుడైన కుబేరుడుగా అదానీకి తిరుగులేకుండా పోయిందని పారిశ్రామిక వర్గాలు భావించాయి. ఇలాంటి తరుణంలో 2023 జనవరి 24న హిండెన్‌బర్గ్ రిసెర్చి గ్రూపు అదానీ వ్యవహారాలపై ఒక సంచలన పరిశోధనా నివేదిక ప్రకటించింది. ఈ గ్రూపు షేర్లు ఇంతగా విజృంభించడం వెనక అనైతిక ఆర్థిక పద్ధతులు న్నాయనీ వెల్లడించింది. అదానీ గ్రూపు బినామీల ద్వారా తన షేర్లను అరువు తీసుకొని మార్కెట్ రేటుకు అమ్ముతూ మళ్లీ తక్కువ రేటుకు కొంటూ, కృత్రిమంగా గిరాకీ పెంచినట్టు వెల్లడించింది. స్టాక్ మార్కెట్ భాషలో దీన్నే షార్ట్ సెల్లింగ్ అంటారు. అంటే ఒక సంస్థ మార్కెట్‌లో తన షేర్లను తనే తీసుకుని భారీగా అమ్మడం, తర్వాత చౌకగా కొనడం, రేటు పెరిగాక విడుదల చేయడం. ఇదే ఒక అభ్యంతరకర మార్గమైతే ఆ సంస్థకు సంబంధించిన బినామీలు లేదా భాగస్వాముల ద్వారానే భారీగా కొనుగోళ్లు, అమ్మకాలు చేయించి జోరుగా పెరిగిపోతున్న భ్రమ కలిగించడం. ఇదంతా ఎందుకంటే సాధారణ మదుపరులు ఎగబడిపోయి షేర్లు కొనుగోలు చేయడానికి. మార్కెట్ విలువ బాగా పెంచి చూపించి రుణాలు, అడ్వాన్సులు పుట్టించుకోవడానికి, అన్నిటినీ మించి ప్రత్యర్థులను దెబ్బ తీయడానికి, ఈ క్రమంలో వీటినే ఆధారంగా చూపి ప్రభుత్వ బ్యాంకులు ఆర్థిక సంస్థల నుంచి ఉదారంగా అప్పులు, భాగస్వామ్యాలు పొందడానికీ ఇవి ఉపయోగపడతాయి. అదానీ విషయంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సహా అనేక సంస్థలు విస్తారంగా సహకరించాయి. ఇదేగాక షేర్ల కొనుగోలులోనూ అవీ పాలుపంచుకున్నాయి. ఈ క్రమంలో విపరీతంగా వందల కోట్లు చేతులు మారి మనీ లాండరింగ్ కార్యకలాపాలు సాగాయి. దీనిపై రెండేళ్ల పరిశోధన జరిపి ఇందుకు సంబంధించిన అనేక వాస్తవాలు, వివరాలు హిండెన్‌బర్గ్ బయిటపెట్టింది. ఆ సమయంలో అదానీ గ్రూపు పెరుగుదల 817 శాతంగా వుండింది. ఆస్తుల విలువ రూ. 17,80,000 కోట్లు. ప్రధాని మోడీకి అత్యంత సన్నిహితుడైన అదానీ వ్యవహారాలపై వెంటనే దర్యాప్తు జరపాలనీ, అన్ని నిజాలు బయిటపెట్టాలనీ ప్రతిపక్షాలు ఆందోళన చేశాయి.

### సుప్రీం కోర్టులో జరిగిందేమిటి?

అదానీపై తీవ్రమైన ఈ ఆరోపణలను విచారించడం కోసం ఒక కమిటీని నియమించాలంటూ ఫిబ్రవరిలో సుప్రీం కోర్టులో పిల్ దాఖలైంది. కోర్టులోనూ పార్లమెంటులోనూ పోరాటం జరుగుతున్నా కేంద్రం కనీసంగా స్పందించలేదు. అదానీ గ్రూపు తనను తాను సమర్థించుకుంటూ ఎదురు దాడి చేసింది. అంతేగాక దూసుకుపోతున్న భారతీయ కంపెనీని దెబ్బ తీయడం కోసం దేశ వ్యతిరేక శక్తులు కుట్రలు పన్నుతున్నాయని బిజెపి నేతలు కొత్త పల్లవి అందుకున్నారు. ఎట్టకేలకు మూడు మాసాల తర్వాత మార్చి 2న సుప్రీంకోర్టు దీనిపై విచారణ జరిపి రెండు మాసాలలోగా నివేదిక నివ్వాలని సెబీని ఆదేశించింది. స్టాక్ మార్కెట్ లావాదేవీలలోనూ డబ్బు మార్పిడిలోనూ అక్రమాలు నిగ్గు తేల్చాలన్నది. మరోవైపున కోర్టు తరపున కూడా ఒక త్రిసభ్య కమిటీని నియమించింది. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అభరు మనోహర్ సప్రే అధ్యక్షతన ఈ కమిటీ నివేదిక మే 19న అందజేసింది. అక్రమాలకు పాల్పడినట్టు ఆధారాలు దొరకలేదని సమర్థించింది. దీనిపై సెబీ వ్యవహరించిన తీరులోనూ ఉల్లంఘనలు లేవంటూనే పూర్తి వివరాలు రాబట్టడంలో అది విఫలమైనట్టు పేర్కొంది. ఏవో పరిశోధనా సంస్థలు అనేక ఆరోపణలు తీసుకొచ్చినా వాటి మూలాలలోకి వెళ్లడంలో సెబి కృతకృత్యం కాలేకపోయింది. అదానీ గ్రూపు షేర్ల విపరీత పెరుగుదల కారణాలు, పెట్టుబడి పెట్టిన కంపెనీలతో వారి బాంధవ్యం వంటి అంశాలను కూడా నిగ్గు తేల్చలేదని విమర్శించింది. సెబీ నిబంధనల మార్పు వల్ల పారదర్శకత లేకుండా పోయిందనీ, లోపాయికారీ పెట్టుబడులు సమకూర్చేవారి వివరాలు దాచిపెట్టబడ్డాయనీ కూడా ఈ కమిటీ చెప్పింది. నిజానికి 2014 లోనే డిఆర్‌ఐ (డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్) దృష్టికి ఈ ఆరోపణలు వచ్చాయనేది ఇక్కడ గమనించాలి. వీటిపై విచారణ జరుగుతున్నట్టు 2020లో 2021లో పార్లమెంటుకు కేంద్రం సమాధానమిచ్చింది. తీరా చూస్తే ఆ దర్యాప్తు లోపభూయిష్టంగా వున్నట్టు సుప్రీం నియమించిన కమిటీనే ఇక్కడ చెప్పడం గమనించదగింది. ఈలోగా తాజా ఆదేశాల ప్రకారం రెండు మాసాల్లో నివేదిక నివ్వాల్సిన సెబీ ఆగష్టు వరకూ పొడగింపు పొందింది. ఇలా మొత్తం ప్రహసనంగా మారిపోగా రాజకీయంగా దానిపై ఎంత కల్లోలం రేగుతున్నా అదానీ మాత్రం యథాతథంగా కార్యకలాపాలు సాగిస్తూ పోయారు. నవంబరు నాటికి వాదనలు వినడం పూర్తి కాగా తీర్పు రిజర్వు చేసిన చీఫ్ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ ధర్మాసనం జనవరి 3న ప్రకటించిన తీర్పు దేశానికి దిగ్భ్రాంతి కలిగించింది.

### అయితే ఓకె..అంతా రైటే..

సెబీ విచారణలో ఎలాంటి పొరబాటు లేదని సుప్రీం కోర్టు కితాబునిచ్చింది. అది విఫలమైంది గనక సిబిఐకి దర్యాప్తు అప్పగించాలనే అభ్యర్థనను తోసిపుచ్చుతూ అది అరుదైన సందర్భాల్లో మాత్రమే సాధ్యమని చెప్పడం మరింత విపరీతమైన అంశం. దీనికి సిజెఐ అనేక వాదనలు తెచ్చారు గాని ఎన్ని రాజకీయ వాజ్యాలలో సిబిఐని, ఎన్ఐఎను తీసుకొచ్చారో దేశమంతటికీ తెలుసు. నిజానికి సుప్రీంకోర్టు సమయంలో సింహ భాగం దానికే సరిపోతున్నది. కంపెనీల షార్ట్ సెల్లింగ్‌పై సెబీ నిబంధనలను తాము నియంత్రించలేమని కూడా చేతులెత్తేసింది. చాలా కాలంగా ఈ విషయంలో పాటిస్తున్న నియంత్రణను కొంతకాలం కిందట మార్చినట్టు వాదించిన సెబీ సమర్థనను ఈ విధంగా సుప్రీం తీర్పు కూడా ఆమోదించింది. అదానీ గ్రూపుపై విస్తారమైన పరిశోధనల సమాచారం, నివేదికలు అందుబాటులో వున్నా సెబీ వాటిని ఉపయోగించుకోలేక పోయిందని తాను నియమించిన కమిటీయే చెప్పినా ధర్మాసనం పట్టించుకోలేదు. పైగా వీరంతా చట్టబద్ధమైన సెబీ నియంత్రణ సంస్థగా విచారిస్తుంటే థర్డ్ పార్టీ (బయిటివారని) ఎందుకని ప్రశ్నించింది. పత్రికల్లో మీడియాలో వచ్చిన నివేదికలను, కథనాలను పరిగణనలోకి తీసుకోనవసరం లేదని ఎదురు వాదించింది. ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ పేపర్స్ (ఒసిసిఆర్‌పి) విడుదల చేసిన నివేదికను పిల్‌లో ప్రస్తావించడాన్ని తోసిపుచ్చింది. ఇది సహజ న్యాయ సూత్రాలకే విరుద్ధమని చెప్పనక్కర్లేదు. సెబీ అనుసరించిన పద్ధతులు, సూత్రాలు సరైనవా కావా అని చెప్పడం తన పరిధిలో వుండదని కూడా వ్యాఖ్యానించింది. అదానీ వ్యవహారాలను గతంలో ఎన్నడూ తాను దర్యాప్తు చేసిందేలేదని సెబీ తన వాంగ్మూలంలో చెప్పడం ఇక్కడ అతి పెద్ద పిల్లి మొగ్గ. మరోపక్క షార్ట్ సెల్లింగ్‌ను స్టాక్ మార్కెట్ లావాదేవీలను నియంత్రణ చేయడం కోసం తాము భవిష్యత్తులో చర్య తీసుకుంటామని కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ ఇచ్చిన హామీని ఓకె చేసింది.

### న్యూస్ క్లిక్ కేసులో ఏమైంది?

తీర్పు రాగానే సత్యం గెలిచిందని అదానీ గొప్పగా స్వాగతించారు. ప్రతిపక్షాలు తీవ్రంగా విమర్శించాయి. పరస్పర విరుద్ధాంశాలను ఎత్తిచూపుతూ కాంగ్రెస్ ప్రతినిధి జైరాం రమేష్ ఒక సమగ్ర ప్రకటన చేశారు. ఈ తీర్పు చాలా నిరుత్సాహ కరమని సిపిఎం పేర్కొంది. ప్రభుత్వం అన్నిటినీ కప్పిపుచ్చడానికి సుప్రీం తీర్పు లైసెన్సుగా మారిందని కూడా సిపిఎం విమర్శించింది. తమాషా ఏమంటే వివరాలు తప్పక వెల్లడించాలని తీర్పు వచ్చిన రెండు రోజుల్లోనే షార్ట్ సెల్లింగ్ నిబంధనలు సెబీ సవరించింది! అదానీని కాపాడే ప్రక్రియ అయిపోగానే వాటి అవసరం తీరిపోయిందన్నమాట. మోడీ రాజ్యంలో సమస్త వ్యవస్థలూ శక్తులూ కూడా అదానీని కాపాడ్డానికే అంకితమైన తీరు ఇది. న్యూస్‌క్లిక్‌పై కేంద్రం దాడికి కారణం నైవేలీ సింఘం ద్వారా దానికి మూడు కోట్ల రూపాయలు అందాయనే ఆరోపణ. వాస్తవానికి అవి చట్టబద్ధంగా జరిగిన లావాదేవీలు. కానీ దాన్ని పెద్ద వ్యవహారంగా చేసి ప్రబీర్ పురకాయస్థ తదితరులను నెలల తరబడి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారు. ఇప్పటికీ వేధిస్తూనే వున్నారు. మీడియాపై అదానీ పట్టు అంతులేకుండా పెరిగిపోతున్న స్థితి కూడా చూస్తున్నాం. 17 లక్షల కోట్ల వ్యాపార సామ్రాజ్యం అక్రమాలను అంతర్జాతీయ సమాజం లోతులు చూపుతున్నా దాటేస్తున్న ఈ సర్కారు న్యూస్‌క్లిక్ విషయంలో మన దర్యాప్తు సంస్థల సమాచారాన్నే మరో రూపంలో ఇచ్చిన న్యూయార్క్ టైమ్స్ కథనాన్ని ఆధారంగా చూపుతుంది. కానీ అదానీకి సంబంధించిన వేల కోట్ల స్టాక్ భాగోతాలలో మనీలాండరింగ్‌లలో మాత్రం పత్రికల కథనాలపై ఆధారపడలేమని అత్యున్నత న్యాయస్థానం తీర్పు చెబుతుంది. తలకిందులు తర్కం అంటే ఇదే కదూ?

## రా కదలిరా కార్యక్రమానికి తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు



మధిర,బోనకల్ జనవరి 7 ప్రజా పాలన ప్రతినిధి : ఆదివారం ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. రా కదలిరా కార్యక్రమానికి బోనకల్ మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా కదలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దొర పాలన పోయి ప్రజా పాలన వచ్చినట్టుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా సైకో పాలన పోయి సైకిల్ పాలన వస్తుందని,అన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ను తిరిగి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో నడిపించడానికి చంద్రబాబు నాయుడు లాంటి నాయకుడు కావాలని రాబోయే ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు చిత్తశుద్ధితో పనిచేసే తెలుగుదేశం పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మైనేని రవికుమార్, కొంగర జగన్, ఏసు పోగు నాగేశ్వరరావు, తూము పురుషోత్తమరావు, మండెపూడి గోర్కే మండపూడి మోహన్ రావు,గొల్లపల్లి నాగ మల్లేశ్వరరావు, పారా వెంకటేశ్వరరావు, వనమా అశోక్, బొగ్గవరపు రామచంద్రయ్య, తోటకూర వెంకటేశ్వరరావు, మంద నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు




మేడిపల్లి, జనవరి 7 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ 25వ డివిజన్లో మకర సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ సాయి నగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ మెగా ముగ్గుల పోటీలలో విహరిక కాలనీ,శ్రీ సాయి నగర్ కాలనీ,సాయి హిల్స్ కాలనీ,క్రాంతి కాలనీల నుండి ఆడపడుచులు,మహిళ సోదరణులు, యువతులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని ముగ్గులను వేశారు.అనంతరం ముగ్గుల పోటీల్లో మొదటి పది బహుమతులతో పాటు పోటీలో పాల్గొన్న మహిళలు అందరికి బహుమతులు అందించిన కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి. ఈ ముగ్గుల కార్యక్రమంలో విహరిక,శ్రీ సాయి నగర్ ,సాయి హిల్స్,క్రాంతి కాలనీ లఅధ్యక్షకార్యదర్శులు,పెద్దలు, నాయకులు,మహిళనాయకురాళ్లు,మహిళలు,యువతియువకులు పాల్గొన్నారు.

# గొర్రెల పంపిణీ ఉన్నట్లా, లేనట్లా..?!



మహబూబాబాద్, జనవరి 7: గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన గొర్రెల పంపిణీ పథకంపై ఆశావహులు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు గొర్రెలను పంపిణీ చేస్తుందా..! లేక రద్దు చేస్తుందా..? అని అయోమయానికి గురవుతున్నారు. దీనిపై ఇంకా స్పష్టత ఇవ్వకపోవడంతో రెండోవిడతలో తమ వాటాధనం కట్టిన లబ్ధిదారులు డబ్బులు తీసుకోవాలా, వద్దా అనే సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు. జిల్లాలో రెండోవిడత ప్రారంభించి, ఎన్నికల సమయానికి ముందు 1,080 యూనిట్లు పంపిణీ చేశారు. ఇంకా 3,629 యూనిట్లు పంపిణీ చేయాల్సి ఉండగా.. ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో అది ఆగిపోయింది.

**2017-18లో గొర్రెల పంపిణీ కార్యక్రమం షురూ..**

గొర్రెల కాపరులు, యాదవులు ఆర్థికంగా లాభపడేందుకు 2017-18లో గొర్రెల పంపిణీ కార్యక్రమం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. మొదటి విడత (ఏ-లిస్టు) 12140 యూనిట్లు పంపిణీ చేపట్టారు. ఒక యూనిట్ అంటే 20 గొర్రెలతో పాటు ఒకపోతు పంపిణీ చేస్తారు. అయితే రెండోలిస్టు (బీ-లిస్టు) 12,109 మందిని ఎంపిక చేశారు. అయితే ఆ సమయంలో (బీ-లిస్టు)ను పంపిణీ చేయాలని గొర్రెల పెంపకందారులు, యాదవులు పలుమార్లు ఆందోళన చేపట్టారు. దీంతో గత ఏడాది రెండోవిడత గొర్రెల పంపిణీ చేపట్టారు. ఒక్క గొర్రెల యూనిట్ రూ. 1.75 లక్షలు కాగా, ప్రభుత్వం రూ. 1,31,250 సబ్సిడీ అందిస్తుండగా లబ్ధిదారుడి వాటాకింద 43,750 చెల్లించాలి. అంటే రూ. 158.93 కోట్లు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుండగా రూ. 52.97 కోట్లు లబ్ధిదారుడి వాటాధనం కింద చెల్లించాలి.

**రెండోవిడతలో 4,709 మంది వాటాధనం చెల్లింపు..**

మహబూబాబాద్ జిల్లాలో రెండోవిడతలో 12,109 యూనిట్ల గొర్రెలు ఇవ్వడానికి జిల్లా పశు సంవర్ధశాఖ నిర్ణయించింది. గతేడాది జూన్ నుంచి అక్టోబర్ చివరి వరకు జిల్లాలో 4,709 మంది రైతులు తమ వాటాధనం కింద రూ. 43,750 చొప్పున రూ. 20.60 కోట్లు రైతుల ఖాతాల్లో నుంచి నేరుగా కలెక్టర్ ఖాతాల్లోకి జమ చేశారు. అయితే ఎన్నికలు సమీపిస్తున్నాయని ఆలోచించిన మిగిలిన లబ్ధిదారులు వాటాధనం జమ చేయలేదు. కాగా, బీఆర్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. జిల్లాలో 1,080 యూనిట్లు పంపిణీ చేసిన సమయంలోనే అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో గొర్రెల పంపిణీకి బ్రేక్ పడింది. ఇంకా 3,629 యూనిట్లు పంపిణీ చేయాలి. ఆ యూనిట్లకు సంబంధించిన లబ్ధిదారుల వాటాధనం రూ. 15.87 కోట్లు కలెక్టర్ ఖాతాల్లో భద్రంగా ఉన్నాయి.

**ఎదురు చూపులు..**

గొర్రెల పథకం.. ఉంటుందా..? లేదా అనేది కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వకపోవడంతో గొర్రెల పెంపకందారులు, యాదవులు ఆందోళన చెందుతూ.. అయోమయానికి గురవుతున్నారు. గొర్రెల పంపిణీ కోసం లబ్ధిదారులు బయట నుంచి అప్పులు తీసుకువచ్చి తమ వాటాధనం కింద చెల్లించారు. అయితే చాలామంది ముందుచూపుతో వాటాధనం కట్టలేదు. కట్టిన వారికి తీరా గొర్రెల పంపిణీ ఆలస్యం జరుగుతోండడంతో వాటాధనం తిరిగి తీసుకోవాలా..? ఒకవేళ తీసుకుంటే కొత్త ప్రభుత్వంలో ఈ పథకం ప్రారంభమైతే తమకు గొర్రెలు వస్తాయా.. రావా అంటూ సందిగ్ధంలో పడుతున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకంపై ఓ వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే!

**గొర్రెల కోసం ఎదురుచూస్తున్నా: మంగ కట్టయ్య పెనుగొండ, కేసముద్రం మండలం**

గత సంవత్సరంలో గొర్రెల పంపిణీ పథకానికి తన పేరును ఎంపిక చేశారు. దాంతో తనదగ్గర చాలినంత డబ్బులు లేకపోవడంతో బయట నుంచి అప్పులు తీసుకువచ్చి వాటాధనం కింద రూ. 43,750 చెల్లించాను. అయినప్పటికి గొర్రెల యూనిట్ పంపిణీ కాలేదు. ఎన్నికలు రావడంతో ఆగిపోయింది. ప్రభుత్వం ఎలాగైనా గొర్రెల పంపిణీని చేపట్టాలి.

**ఆందోళన వద్దు : జె.సుధాకర్, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి, మహబూబాబాద్**

రెండోవిడతలో ఆగిపోయిన 3,629 మంది లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారికి సంబంధించిన రూ. 15.87 కోట్ల వాటాధనం కలెక్టర్ ఖాతాలోనే భద్రంగా ఉన్నాయి. జిల్లాకు 12,109 యూనిట్ల గొర్రెల పంపిణీ లక్ష్యం కాగా, 4,709 మంది లబ్ధిదారులు రూ. 43,750 చొప్పున వాటాధనం చెల్లించారు. అందులో ఎన్నికల కోడ్ వచ్చేంత వరకు 1,080 యూనిట్లు పంపిణీ చేశాం. మిగతా యూనిట్ల పంపిణీ ఆగిపోయింది. ఈ విషయంపై ప్రభుత్వం ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు. వాటధనం చెల్లించిన లబ్ధిదారులు తమకు వాటాధనం కావాలని అడిగితే వారికి అందించడం జరుగుతుంది. డబ్బు వాపసు ఇచ్చినప్పటికి ఈ పథకం మంజూరైతే పేరు తొలగించడుతుందని ఆందోళన చెందవద్దు.

# సంకెళ్లను తెంచి.. స్వేచ్ఛను పంచి..

మొదటిపేజీ తరువాయి



అన్నగా నేనున్నానని హామీ ఇస్తూ జరిగిన ఈ నెలరోజుల ప్రయాణం కొత్త అనుభూతిని ఇచ్చింది. పేదల గొంతుక వింటూ.. యువత భవితకు దారులు వేస్తూ.. మహాలక్ష్ములు మన ఆడబిడ్డల మొఖంలో ఆనందాలు చూస్తూ.. రైతుకు భరోసా ఇస్తూ..సాగిన నెల రోజుల నడక ఉజ్వల భవిత వైపునకు అడుగులు వేస్తోంది. పెట్టుబడులకు కట్టుబడి ఉన్నామంటూ.. పారిశ్రామిక వృద్ధికి పెద్దపీట వేస్తూ.. నగరాల అభివృద్ధికి నగిషీలు చెక్కుతూ.. మత్తులేని చైతన్య తెలంగాణకు గట్టి పట్టుదలతో సాగిన పాలన బాధ్యతగా సాగింది. రేవంతన్నగా తెలంగాణ ప్రజలు నన్ను గుండెల్లో పెట్టుకున్నరు. వారి హృదయంలో శాశ్వతంగా నిలిచిపోయేలా ఇక ముందు కూడా నా బాధ్యత నిర్వర్తిస్త' అంటూ హామీ ఇస్తూ రేవంత్‌రెడ్డి ట్విట్టర్‌లో ఎమోషనల్ పోస్ట్‌పెట్టారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకుపోతోంది: బండ్ల గణేశ్



**హైదరాబాద్:** రాష్ట్రంలో నెలరోజుల కాంగ్రెస్‌పాలనపై సినీ నిర్మాత, కాంగ్రెస్‌నేత బండ్ల గణేశ్ ప్రశంసలు కురిపించారు. ఈమేరకు ఆయన వీడియో సందేశాన్ని విడుదల చేశారు. 'అనుభవం లేకున్నా సీఎం రేవంత్‌రెడ్డి అద్భుత పాలన అందిస్తున్నరు. వచ్చే ఐదేండ్లలో భారత్‌లోనే అగ్రరాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతారు. రాష్ట్రంలో దొరతనం లేదు. ప్రతి ఒక్కరూ నిజాయితీగా, ఆనందంగా ఉంటున్నారు. ప్రజాపాలన అంటే ఏంటో రేవంత్ చూపిస్తున్నరు. ప్రగతి భవన్‌ను ప్రజాభవన్‌గా మార్చారు. ఫ్రీ జర్నీకి మంచి రెస్పాన్స్‌వస్తోంది. ప్రజా శ్రేయస్సు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకుపోతోంది' అని తెలిపారు.

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పరామర్శించిన మాజీ గవర్నర్ నరసింహన్ దంపతులు

(మొదటి పేజీ తరువాయి)

దాంతో యశోద ఆస్పత్రి వైద్యులు ఆయనకు సర్జరీ చేసి నాలుగు వారాల విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అప్పటి నుంచి ఆయన నందినగర్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో పలువురు ప్రముఖులు ఆయనను పరామర్శించేందుకు వస్తున్నారు. గురువారం ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి కూడా కేసీఆర్‌ను పరామర్శించి వెళ్లారు. మాజీ గవర్నర్ నరసింహన్ దంపతులు కేసీఆర్‌ను పరామర్శించేందుకు వచ్చిన సందర్భంగా మాజీ మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, బీబీ పాటిల్ తదితరులు కూడా అక్కడికి వచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, గవర్నర్ హోదాలో నరసింహన్ అందించిన సంపూర్ణ సహకారం చర్చకు వచ్చిన సందర్భంలో.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి ధన్యవాదాలు తెలిపారు. మరోవైపు తమ నివాసానికి వచ్చిన అతిథులను కేసీఆర్ దంపతులు నిండు మనసుతో సత్కరించారు. వారికి పట్టువస్త్రాలు సమర్పించి సంప్రదాయ పద్ధతిలో అతిథి మర్యాదలు చేశారు. కేసీఆర్ దంపతులు చూపించిన ఆదరాభిమానాలకు నరసింహన్ దంపతులు అభినందనలు తెలిపారు.


నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా
ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...?
మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373




కావలెను
స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

SNEHA MACS LTD Ph : 7660027682
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
5 సం.ల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 12% వడ్డీ
గత 20 సం॥లుగా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.NO. NO. 6-2-19/3/12, 3rd Floor, Doulat Plaza, Lakdikapool, Hyderabad, Telangana.
Email : snehamacsltd@gmail.com




SNEHA MACS LTD Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
Regd. No. TS/ DCO/HYD/MACS/2017?314 Dt 30th May 2017
స్నేహ పెన్షన్ స్కీమ్
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి 7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును

| సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును | మీ డిపాజిట్ లభించే వడ్డీ |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55,000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
డాక్టర్ కె. శివభాగ్యారావు IRS, VRS చైర్మన్
ఎస్. రామకృష్ణ మ్యాక్స్ ప్రెసిడెంట్, సెల్ : 9133312134



# ఆ నెత్తుటి కూడు మాకొద్దు

- పాలస్తీనీయుల పక్షానే మేము
- కేంద్రానికి తేల్చి చెప్పిన భారత నిర్మాణ కార్మికుల సమాఖ్య



ఇజ్రాయిల్‌లో పనుల కోసం వెళ్లేందుకు వేచిచూస్తున్న పాలస్తీనా కార్మికులు

న్యూఢిల్లీ : గాజాలో రక్తపుటేరులు పారిస్తూ, పెద్దయెత్తున మారణ హెూమం సృష్టిస్తున్న ఇజ్రాయిల్‌లో పనిచేయడానికి మమ్మల్ని పంపిస్తారా? ఆ నెత్తుటి కూడు మాకొద్దు. పాలస్తీనీయుల పక్షానే మేము ఉంటామని భారత నిర్మాణ కార్మికుల సమాఖ్య కేంద్ర ప్రభుత్వానికి శనివారం తేల్చి చెప్పింది. ఇంతవరకు అమెరికా, బ్రిటన్, కొన్ని యూరప్ దేశాల్లోని రక్షణ రంగ పరికరాలు, బాంబులు తయారు చేసే ఫ్యాక్టరీల్లో కార్మికులు, ఇజ్రాయిల్‌కు ఆయుధాలు ఎగుమతి చేసేందుకు ఓడరేవుల్లో కళాసీలు తిరస్కరించడం చూశాము. ఆ స్ఫూర్తి ఇప్పుడు భారత్‌లోనూ వెల్లివిరుస్తోంది. బీజేపి పాలిత రాష్ట్రాలైన హర్యానా, యుపి, గుజరాత్, మధ్య ప్రదేశ్, చత్తీస్ గఢ్‌లలో నిర్మాణ కార్మికులకు అధిక వేతనాలు ఎరగా వేసి, ఇజ్రాయిల్‌కు తరలించాలని బీజేపి ప్రభుత్వాలు చేసిన యత్నాలకు భవన నిర్మాణ కార్మికులు ఆదిలోనే గట్టి షాక్ ఇచ్చారు. ఇజ్రాయిల్ నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వేలాదిమంది పాలస్తీనా కార్మికులను నెతన్యాహు ప్రభుత్వం తొలగించింది. గాజాకు చెందిన పాలస్తీనా కార్మికుల వర్క్ పర్మిట్లను రద్దు చేసిన ఇజ్రాయిల్ ప్రభుత్వం పాలస్తీనా వర్కర్ల స్థానంలో దాదాపు లక్ష మంది కార్మికులను భారత్ నుండి తీసుకోవడానికి ఇజ్రాయిల్ చర్యలు తీసుకుంటోందని వార్తలు వచ్చాయి.

ఈ మేరకు బీజేపి పాలనలో వున్న రాష్ట్రాల నుండి నిర్మాణ రంగ కార్మికులను ఇజ్రాయిల్‌కు పంపేందుకు చర్యలు తీసుకోవాలంటూ హుకుమ్ జారీ చేసినట్టు వార్తలొచ్చాయి.. హర్యానా ప్రభుత్వం పదివేల మంది కార్మికులను రంగం సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలో దేశంలోని ప్రధాన కార్మిక సంఘాలు నవంబరు తొలినాళ్ళలో ఒక ప్రకటన కూడా జారీ చేశాయి. పాలస్తీనా కార్మికులను తొలగించి ఆ స్థానంలో భారత్ నుండి కార్మికులను పంపాలనుకోవడం అనైతికమైన చర్య అంటూ విమర్శించాయి. ఇటువంటి చర్య తీసుకుంటే, పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ ఊచకోత చర్యలను సమర్ధించినట్లే అవుతుందని స్పష్టం చేశాయి. భారత ప్రభుత్వం ఇచ్చే కనీస వేతనాల కన్నా అధికంగా 1609 డాలర్ల అధిక నెలవారీ వేతనం ఇస్తామంటూ ఆశ చూపి యుపి నుండి నిర్మాణ రంగ కార్మికులను ఇజ్రాయిల్‌కు పంపేందుకు ప్రయత్నాలు చేపట్టింది. అయితే, ఇక్కడ కీలకమైన అంశం ఏమిటంటే, ఈ వేతనాలేవీ కూడా వెంటనే ఇవ్వరు. కాంట్రాక్టు చివరిలో కార్మికులకు ఇచ్చేలా కాంట్రాక్టు కంపెనీ వద్ద ఈ మొత్తాలను డిపాజిట్ చేస్తారు.

ఈ కాంట్రాక్టు కాల పరిమితి ఏడాది నుండి ఐదేళ్ల మధ్య వుంటుంది. ఇదిలావుండగా, హర్యానా ప్రభుత్వం నుండి కార్మికులను పంపడంపై ప్రకటన రాగానే భారత నిర్మాణ రంగ కార్మికుల సమాఖ్య (సిడబ్ల్యుఎఫ్ఐ) ప్రభుత్వ చర్యలను తీవ్రంగా విమర్శించింది. ఇజ్రాయిల్‌కు ఇలా నిర్మాణ రంగ కార్మికులను పంపడానికి బదులుగా గాజాలో తక్షణ కాల్పుల విరమణ కోసం పిలుపివ్వాల్సిందిగా భారత ప్రభుత్వాన్ని కోరింది. పాలస్తీనా ప్రజల ప్రయోజనాలకు భారత దేశంలోని నిర్మాణ రంగ కార్మికులు, సమాఖ్య కట్టుబడి వున్నారని, వారికి పూర్తి సంఘీభావాన్ని ప్రకటిస్తున్నారని సిడబ్ల్యుఎఫ్ఐ పేర్కొంది.

# కొనుగోళ్ల జోష్


- గతవారం సెన్సెక్స్ 180 పాయింట్లు అప్




ముంబై : దేశీయ స్టాక్‌మార్కెట్లు వరుస లాభాలతో దూసుకెళ్తున్నాయి. కొనుగోళ్ల వెల్లువెత్తడంతో మార్కెట్లు పుంజుకుని లాభాల జోరును చూపించాయి. గతవారం బిఎస్ఇ సూచీ సెన్సెక్స్ 180 పాయింట్ల వరకు లాభపడింది. సెన్సెక్స్ సూచీ మళ్లీ 72,000 పాయింట్ల మార్కును దాటింది. ఇక నిఫ్టీ 21,700 పాయింట్ల మార్కును దాటింది. వారం చివరి రోజు శుక్రవారం మార్కెట్ భారీ ఒడిదుడుకులను చూసింది. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ స్టాక్‌లలో కొనుగోళ్లు కనిపించాయి. మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 178 పాయింట్ల జంప్‌తో 72026 పాయింట్ల వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 52 పాయింట్ల లాభంతో 21,170 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఐటి షేర్లలో అత్యధికంగా లాభపడ్డాయి. ఇక ఆటో, ఎనర్జీ, ఇన్‌ఫ్రా, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాల షేర్లు లాభాలతో ముగిశాయి. బ్యాంకింగ్, ఫార్మా, ఎఫ్ఎంసిజి, మెటల్స్, హెల్త్‌కేర్ రంగాల షేర్లు నష్టపోయాయి. బిఎస్ఇలో లిస్టయిన షేర్ల మార్కెట్ క్యాపిటలైజేషన గురువారం లిస్టెడ్ కంపెనీల మొత్తం విలువ రూ.368.43 లక్షల కోట్లు ఉండగా, శుక్రవారం ఇది రూ.369.23 లక్షల కోట్లకు చేరుకుంది. భారత్ జిడిపి వృద్ధి రేటుపై ప్రభుత్వం సానుకూల దృక్పథాన్ని చూపింది. ప్రభుత్వం 2023–24 జిడిపి(స్థూల దేశీయోత్పత్తి) అంచనాను 7.3 శాతానికి పెంచింది. అంతకుముందు 2022–23లో ఇది 7.2 శాతంగా ఉంది. 2023–24 ఆర్థిక సంవత్సరానికి ముందస్తు జాతీయ ఆదాయం అంచనాలను శుక్రవారం కేంద్ర గణాంకాల శాఖ(ఎన్ఎస్ఓ) విడుదల చేసింది. 2023–24లో భారతదేశ జిడిపి రూ.296.58 లక్షల కోట్లుగా ఉంటుందని అంచనా వేసింది. జాతీయ ఆదాయం మొదటి ముందస్తు అంచనాలో 2011–12 స్థిరమైన ధరల ప్రకారం, వాస్తవ జిడిపి 2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ. 171.79 లక్షల కోట్లకు చేరుకోనుంది. 2022–23 ఆర్థిక సంవత్సరానికి 160.06 లక్షల కోట్ల జిడిపి తాత్కాలిక అంచనా 2023 మే 31న విడుదల చేశారు. అధికారిక ప్రకటన ప్రకారం, 2023–24 ఆర్థిక సంవత్సరంలో ప్రస్తుత ధరల ప్రకారం జిడిపి రూ. 296.58 లక్షల కోట్లుగా అంచనా వేశారు. 2023 మే 31న విడుదల చేసిన 2022–23 సంవత్సరానికి సంబంధించిన తాత్కాలిక అంచనాల ప్రకారం, జిడిపి రూ. 272.41 లక్షల కోట్లు ఉంది. ఈ గణాంకాలు మార్కెట్‌కు సానుకూల సంకేతాలు ఇవ్వనున్నాయి.

# ఏడేళ్ల కనిష్టానికి స్టార్టప్ నిధులు

- గతేడాది 73 శాతం పతనం




న్యూఢిల్లీ : భారతీయ స్టార్టప్‌లు గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్నాయి. మోడి ప్రభుత్వానికి కార్పొరేట్లకు వేల కోట్ల రుణాలు ఇప్పించడంలో ఉన్న ఆసక్తి.. చిన్న సంస్థలకు నిధుల మద్దతు అందించడంలో లేదని స్పష్టమవుతోంది. గతేడాది డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో స్టార్టప్‌ల నిధుల సమీకరణ ఏడేళ్ల కనిష్టానికి పడిపోయాయి. 2016 మూడో త్రైమాసికం నాటి స్థాయికి నిధుల లభ్యత తగ్గింది. గడిచిన త్రైమాసికంలో కొత్త వెంచర్ స్టార్టప్‌లు అత్యల్ప ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్‌లతో తీవ్ర ఆందోళన పరిస్థితులను ఎదుర్కొన్నాయని ట్రాక్షన్ రీసెర్చ్ వేదిక పేర్కొంది. భారత్‌లోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా అమెరికా, బ్రిటన్, చైనా, సౌత్ ఈస్ట్ ఏసియా దేశాల్లోనూ స్టార్టప్‌లు ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. 2023లో భారతీయ స్టార్టప్‌లు నిధుల సమీకరణలో దాదాపు 73 శాతం క్షీణతను చవిచూశాయి. అంతకుముందు సంవత్సరంలో 25 బిలియన్లతో పోలిస్తే గతేడాది ఏడు బిలియన్లను సేకరించాయి. 2022 నుంచి స్టార్టప్‌లు నిధుల ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఫిన్‌టెక్, రిటైల్, ఎంటర్‌ప్రైజ్ అప్లికేషన్లు, ఎన్విరాన్‌మెంట్ టెక్, స్పేస్ టెక్ రంగాల స్టార్టప్‌లు ఎక్కువ నిధులు సమీకరించగలిగాయి. గతేడాది ఫిన్‌టెక్ రంగం 2.8 బిలియన్ డాలర్ల నిధులను సమీకరించగా.. అంతక్రితం ఏడాది 5.8 బిలియన్ డాలర్లను పొందాయి. 2023లో రిటైల్ రంగం స్టార్టప్‌లు 67 శాతం పతనంతో 1.9 బిలియన్ డాలర్ల నిధులను అందుకున్నాయి.

# ఆంధ్రా కాంట్రాక్టర్లకు దోచిపెట్టారు

- వారి జేపులు నింపేందుకే కాళేశ్వరం
- కేసీఆర్ గెలిస్తే ఆయకట్టు ధ్వంసమయ్యేది
- ఇంజనీర్లు హెచ్చరించినా పట్టించుకోలేదు
- మాజీ సీఎంపై మండిపడ్డ కోదండరాం
- కాళేశ్వరం లోపాలపై ప్రెస్‌క్లబ్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్



'ఎక్కడ పైసలు సప్పుడు చేస్తయో.. అక్కడ జ్ఞానం పని చేయదు' అనేది ఎనుకటి సామెతని, కాళేశ్వరం విషయంలో కేసీఆర్ తీరుకు ఇదే నిదర్శనంగా నిలిచిందని టీజేఎస్ చీఫ్ ప్రొఫెసర్ కోదండరాం విమర్శించారు. ఆంధ్రా కాంట్రాక్టర్ల జేబులు నింపడానికే మాజీ సీఎం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని ఆరోపించారు. దీనికోసం ప్రాణహిత - చేవెళ్ల లిఫ్ట్ స్కీమ్ ను రీడిజైన్ చేశారని మండిపడ్డారు. తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లికి తక్కువ ఖర్చుతో నీటిని తెచ్చుకునే మార్గం ఉన్నప్పటికీ గత ప్రభుత్వం దానిని ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టిందని చెప్పారు. దీని స్థానంలో గోదావరి - కృష్ణా లింక్ ప్రాజెక్టును కేసీఆర్ తెరపైకి తెచ్చారని విమర్శించారు. కేసీఆర్ మూడోసారి గెలిస్తే రెండు ప్రధాన నదుల కింద ఆయకట్టు ధ్వంసమయ్యేదని, రైతులు ఆగమయ్యేవారని చెప్పారు. కొంతమంది కాంట్రాక్టర్లు, కొన్ని పైపుల కంపెనీలు మాత్రమే బాగుపడేవని తెలిపారు. అయితే, ప్రజలు విజ్ఞతతో వ్యవహరించి తెలంగాణను ఆ ప్రమాదం నుంచి తప్పించారని ప్రశంసించారు.

**ఇంజినీర్స్ ఫోరం ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్..**

కాళేశ్వరం లోపాలపై తెలంగాణ ఇంజనీర్స్ ఫోరం కన్వీనర్ దొంతుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో పవర్ పాయిం ట్ ప్రజెంటేషన్ జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.. కాళేశ్వరంలోని లోపాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయని చెప్పారు. ఈ ప్రమాదాలను ముందే ఊహించి ఇంజనీర్లు హెచ్చరించినా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టించుకోలేదని ఆరోపించారు. గత ప్రభుత్వం రికార్డుల కోసమే పనిచేసింది తప్ప ప్రాజెక్టులు పది కాలాలు మన్నికగా ఉండాలనే ఆలోచన చేయలేదన్నారు. రైతులకు దీర్ఘకాలం పాటు ఉపయోగపడాలనే లక్ష్యం, చిత్తశుద్ధి గత ప్రభుత్వానికి లోపించిందని విమర్శించారు.

# దక్షిణ కొరియా వార్తలను ఖండించిన కిమ్ జోంగ్ ఉన్ సోదరి



ప్యోంగ్యాంగ్ : తమ సరిహద్దుకు సమీపంలో ఫిరంగి కాల్పులు జరిపారన్న దక్షిణ కొరియా వార్తలను ఉత్తర కొరియా ఖండించింది. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ సోదరి ఈ వార్తలను తోసిపుచ్చారు. తమ సైన్యం ఆ ప్రాంతంలో ఒక్క షెల్‌ను కూడా కాల్చలేదని కిమ్ యో జోంగ్ అధికారిక ప్రకటనలో తెలిపారు. తమ సైన్యం 60 సార్లు కాల్పుల శబ్దాన్ని అనుకరించేలా పేలుడు పదార్థాలను పేల్చిందని, దక్షిణ కొరియా సైన్యం ప్రతిస్పందనను వీక్షించిందని పేర్కొన్నారు. తాము ఊహించిన విధంగానే ఫలితం వచ్చిందని ఆమె అన్నారు. పేలుడు శబ్దాలను దక్షిణ కొరియా ఫిరంగి కాల్పులుగా తప్పుగా అంచనావేశారు. తాము రెచ్చగొట్టామని, అసత్యవాదన చేశారని అన్నారు. భవిష్యత్తులో ఉత్తర కొరియాలో ఆకాశంలో ఉరుముల మెరుపుల శబ్దాన్ని కూడా కాల్పులగానే తప్పుగా అంచనా వేస్తుందని మండిపడ్డారు. యోన్‌ప్యోంగ్ ద్వీపం సమీపంలో ఉత్తర కొరియా దళాలు 60కి పైగా ఫిరంగి రౌండ్‌లను ప్రయోగించినట్లు శనివారం దక్షిణ కొరియా ప్రకటించింది. 2018 ఒప్పందం ప్రకారం ప్రకటించిన బఫర్ జోన్‌లోనే షెల్స్ పడ్డాయని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ప్రకటించారు. ఆ ముందు రోజు ఇరు దేశాలు వివాదాస్పద సముద్రసరిహద్దు సమీపంలోని అదే ప్రాంతంలో ప్రత్యక్షంగా సైనిక విన్యాసాలను ప్రదర్శించిన సంగతి తెలిసిందే.

# ఇజ్రాయిల్ మారణకాండ

- ఖాన్ యూనిస్‌లో ఇంటిపై దాడి : 22మంది పాలస్తీనియన్ల మృతి
- ప్రధాన బాధితులు చిన్నారులేనన్న యునిసెఫ్
- ఇజ్రాయిల్ ఎయిర్‌బేస్ లక్ష్యంగా హిజ్బుల్లా రాకెట్ దాడులు



చిన్నారుల మృతదేహాలను చూపుతున్న పాలస్తీనా వాసులు

గాజా : ఖాన్ యూనిస్ నగరంలోని ఇంటిని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ బలగాలు జరిపిన దాడిలో 22మంది పాలస్తీనియన్లు మరణించారు. ఈ నగరం సురక్షిత ప్రాంతమనుకుని ఇక్కడకు తమ కుటుంబం తరలివచ్చిందని, కానీ ఇక్కడ శుక్రవారం రాత్రి జరిగిన దాడిలో తాను మినహా మిగిలిన కుటుంబ సభ్యులంతా మరణించారని 11 ఏళ్ల బాలుడు ఏడుస్తూ మీడియాకు తెలిపాడు. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్, తూర్పు జెరూసలేంవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఇజ్రాయిల్ బలగాలు దాడులు కొనసాగిస్తున్నాయి. అనేకచోట్ల పాలస్తీనియన్ల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదురవుతోందని వార్తలందుతున్నాయి. గాజా ప్రాంతం పాలస్తీనియన్లకు మృత్యుకుహరంలా మారిందని ఐక్యరాజ్య సమితి మానవతా కార్యకలాపాల విభాగం చీఫ్ వ్యాఖ్యానించారు. హమస్ డిప్యూటీ నేత అల్ ఆరౌరి మృతికి కారణమైన ఇజ్రాయిల్ దాడిపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో లెబనాన్ అధికారికంగా ఫిర్యాదు నమోదు చేసింది.

గాజాలో పౌరులపై ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధాన్ని తక్షణమే ముగించాలని పాలస్తీనా స్వతంత్ర మానవ హక్కుల కేంద్రానికి చెందిన న్యాయవాది బహజత్ అల్ హెలో విజ్ఞప్తి చేశారు. రాఫా నగరం నుంచి ఆయన మాట్లాడుతూ పాలస్తీనియన్లుగా అత్యంత క్లిష్టమైన, బాధాకరమైన పరిస్థితుల్లో జీవిస్తున్నామన్నారు. 20లక్షల మందికి పైగా ప్రజలు బందీలుగా వున్నారని అన్నారు. ఇజ్రాయిలీ బలగాల విచక్షణారహిత దాడులతో రోజూ చావు అంచుల వరకు వెళుతున్నామని అన్నారు. ఇంత జరుగుతున్నా ప్రపంచం నోరెత్తకుండా మౌనం పాటించడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇజ్రాయిల్‌ను జవాబుదారీ చేసేలా ఒక్క చర్య కూడా తీసుకోవడంలో యావత్ ప్రపంచ దేశాలు విఫలమయ్యాయని అన్నారు.

గాజాలో చిన్నారులందరూ తీవ్రమైన పోషకాహార లోపానికి గురవుతున్నారని, తీవ్ర స్థాయిలో భయకంపితులవుతున్నారని యునిసెఫ్ పేర్కొంది. ప్రస్తుతం నెలకొన్న మానవతా సంక్షోభంలో ప్రధాన బాధితులు చిన్నారులేనని యునిసెఫ్ ప్రతినిధి టెస్ ఇన్‌గ్రామ్ వ్యాఖ్యానించారు.

హమస్ నేతను హత్య చేయడానికి ప్రతిస్పందనగా హిజ్బుల్లా రాకెట్ దాడులకు పాల్పడింది. మెరాన్ ఎయిర్‌బేస్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులకు పాల్పడినట్లు హిజ్బుల్లా శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. 62 రాకెట్లతో ఇజ్రాయిల్ మిలటరీకి కీలకమైన పోస్టును లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగినట్లు ఆ ప్రకటన పేర్కొంది. ఉత్తర ఇజ్రాయిల్‌వ్యాప్తంగా నగరాలు, పట్టణాల్లో వైమానిక దాడులను సూచిస్తూ సైరన్లు మోగాయి.



ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు, రక్షణ మంత్రి యోవ్ గాలంట్, మంత్రి బెనీగాంజ్

# ఇజ్రాయిల్ నేతృత్వంలో గాజా పాలనా పగ్గాలు

## ఇజ్రాయిల్ రక్షణ మంత్రి

టెల్ అవీవ్ : గాజా ప్రాంతంపై బాంబు దాడులను ముగించిన తర్వాత ఆ ప్రాంతంలో ఏం చేయాలనే ప్రణాళికలను ఇజ్రాయిల్ వెల్లడించింది. 'విజన్ ఫర్ ఫేజ్ త్రీ' పేరుతో రక్షణ మంత్రి యోవ్ గాలంట్ పంచుకున్న పత్రంలో ఈ వివరాలు వున్నాయి. ఈ ప్రణాళికల వివరాలను ఈ వారంలో ప్రధాని బెంజమిన్ నెతన్యాహు యుద్ధ కేబినెట్‌కు అందజేశారు. గాజా స్ట్రిప్ పౌర పాలనా యంత్రాంగాన్ని ఇజ్రాయిల్ మార్గనిర్దేశకత్వంలో పనిచేసే పాలస్తీనా సంస్థకు అందజేయనున్నట్లు ఆ ప్రణాళిక పేర్కొంది. రోజువారీ పాలనా వ్యవహారాలను ఈ సంస్థ పర్యవేక్షిస్తుంది. భద్రతా నియంత్రణ ఇజ్రాయిల్ అదుపులో వుంటుంది.

అవసరమైనంత కాలమూ గాజా దక్షిణ ప్రాంతంలో హమాస్‌తో పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉత్తర గాజాలో స్థాయి తగ్గించిన 'కొత్త పోరాట విధానానికి' ఇజ్రాయిల్ బలగాలు ఏ విధంగా మారతాయో గాలంట్ ఆ ప్రణాళికలో వివరించారు. గాజాలో చర్యలు తీసుకునే హక్కును ఇజ్రాయిల్ అట్టిపెట్టుకుంటుంది. అంటే తమకు ఇష్టమైనప్పుడల్లా బలగాలు వచ్చి వెళ్లే వీలు వుంటుంది.

పాలస్తీనా అథారిటీ ప్రధాని మహ్మద్ షటయె మాట్లాడుతూ, అంతిమంగా ఏర్పాటు చేసే ఏ అమరిక అయినా కూడా 'మొత్తంగా పాలస్తీనాకు రాజకీయ పరిష్కారం అందించేలా వుండాలి' తప్పితే కేవలం గాజాకు పరిష్కారం అందించేలా వుండరాదని స్పష్టం చేశారు. వెస్ట్ బ్యాంక్ నుండి రాజకీయంగా గాజాను వేరు చేయాలని ఇజ్రాయిల్ భావిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. గాజాను అతి త్వరలోనే వీడి ఇజ్రాయిల్ వెళుతుందని తాను భావించడం లేదన్నారు. ఇజ్రాయిల్ ఆక్రమిత ఆర్మీ నేతృత్వంలో తన స్వంత పాలనా యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఇజ్రాయిల్ భావిస్తోందన్నారు. గాజాలో యుద్ధానంతరం చేపట్టే చర్యలు, ప్రణాళికలను వెల్లడించాల్సిందిగా అంతర్జాతీయంగా ఒత్తిడి వస్తున్నా ఇజ్రాయిల్ వెల్లడించకుండా మొండికేస్తోంది.

# చలికాలం.. సమస్యలతో సహవాసం

## దుప్పట్ల పంపిణీ లేదు.. వేడినీటి యంత్రాలులేవు
## చన్నీటి స్నానాలు.. చెట్లకింద భోజనాలు..
## విద్యార్థులకు తప్పని ఇబ్బందులు



వాంకిడి, జనవరి 7: గిరిపుత్రులకు భోజనవసతితో పాటు మెరుగైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన గిరిజన ఆశ్రమపాఠశాలలు సమస్యలకు నిలయాలుగా మారుతున్నాయి. గిరిజన గ్రామాల్లో ఏర్పాటు చేసిన గిరిజన ఆశ్రమపాఠశాలలపై ఉన్నతాధికారులు నిర్లక్ష్యవైఖరిని అవలంభిస్తుండడంతో పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు సమస్యలతో సహవాసం చేయాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. బోధనపై శ్రద్ధ తీసుకుంటున్నా సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

ఒకవైపు చలి, మరోవైపు వసతుల కొరత మధ్య జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ఆశ్రమ పాఠశాలలకు ప్రభుత్వం ఏటా లక్షల నిధులు కేటాయిస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపంతో సౌకర్యాలు ఉండడం లేదు. జిల్లాలో 45గిరిజన ఆశ్రమపాఠశాలలు ఉండగా 12,327మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. జిల్లాలోని అనేక పాఠశాలల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలు, డైనింగ్ హాల్ తదితర సమస్యలు వేధిస్తున్నాయి.

పాఠశాలల్లో విద్యార్థులకు వేడి నీళు అందించేందుకు ఏర్పాటుచేసిన సోలార్ వేడినీటి యంత్రాలు చెడిపోయి ఏళ్లు కావస్తున్నా అధికారులు మరమ్మతులు చేయించడం లేదు. దీంతో విద్యార్థులు చన్నీళ్లతోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది. ప్రస్తుతం చలికాలం కావటంతో విద్యార్థులకు తిప్పలు తప్పడంలేదు. పాఠశాలల్లో డైనింగ్‌హాల్ లేకపోవడంతో పాఠశాల ఆవరణలోని చెట్ల కింద నీడలో విద్యార్థులు భోజనాలు చేస్తున్నారు. వంటశాలలు లేకపోవడంతో వంట మాస్టర్లు వంటకాలు చేయడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పంపిణీ కాని దుప్పట్లు

కనిష్ట స్థాయికి పడిపోతున్న ఉష్ణోగ్రతలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కో పాఠశాలల్లో 200నుంచి 500లకు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరిలో కొందరు జ్వరం, జలుబు, చర్మవ్యాధులు, రక్తహీనతతో పాటు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. చలి కాలం ఆరంభంలో పంపిణీ చేసే దుప్పట్లు నేటివరకు ఐటీడీఏ అధికారులు పంపిణీ చేయలేదు. దీంతో విరిగిన తలుపులు, ఊడిన కిటికీలతో ఆశ్రమ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు చలికి గజగజ వణుకుతూ కాలం వెళ్లదీస్తున్నారు. ఏటా డిసెంబరులో విద్యార్థులకు దుప్పట్లు సరఫరా చేయాల్సిన అధికారులు నేటికీ పంపిణీ చేయలేదు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతోపాటు వసతిగృహాల్లో ఏఎన్ఎం పోస్టులు భర్తీ కాకపోవ డంతో విద్యార్థులకు సకాలంలో వైద్యచికిత్సలు అందడంలేదు. విద్యార్థులకు రాత్రి, పగలు ఏదైనా అనారోగ్య సమస్య వస్తే ఆశ్రమపాఠశాలల్లో ప్రథమ చికిత్సలు చేయడానికి ఏఎన్ఎంలు లేక ప్రభుత్వవైద్యశాలకు వెళ్లక తప్పడం లేదు.

అందని పోషకాహారం..

గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పాలు, పండ్లు, గుడ్లు, చికెన్‌లను ఐటీడీఏ అధికారులు టెండర్ నిర్వహించి సరఫరా చేయాల్సి ఉంది. నాలుగు నెలల నుంచి టెండరు తీసుకున్న కాంట్రాక్టర్‌కు బిల్లులు రాకపోవడంతో అతను సరఫరాను నిలిపివేశాడు. ఆయా పాఠశాలల్లో హెచ్ఎంలు, వార్డెన్‌లు సరకు లను సమకూర్చుకోవాలని అనంతరం బిల్లులు ఇస్తామని అధికారులు చెప్పడంతో నాలుగు నెలల నుంచి హెచ్ఎంలు, వార్డెన్‌లు తమ సొంత డబ్బులతో అవసరం ఉన్న సరకులు తీసుకు వస్తున్నారు. బిల్లులు లేక సొంత డబ్బులు కట్టలేక తీసుకువచ్చిన సరకులకు సంబంధించిన డబ్బులు అధికమొత్తం కావడంతో కట్టలేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం అనేక పాఠశాలల్లో విద్యార్థులకు గుడ్డు, అరిటిపండ్లు అందించడంలేదు.

సమస్యలపై ఉన్నతాధికారులకు నివేదిక అందించాం..

– చంద్రమౌళి– హెచ్ఎం, గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల, బంబార

పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉన్నతాధికారులకు నివేదికలు పంపించాం. సోలార్ వేడినీటి యంత్రం, మరుగుదొడ్లు పనిచేయడం లేదు. నాలుగునెలల నుంచి విద్యార్థులకు పోషకాహారం అందడం లేదు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను ఉన్నతాధికారులకు నివేదికలు పంపించాం.

# కౌలు రైతుకు సాయం అందేనా?

మంచిర్యాల, జనవరి 7 : ఆరుగాలం రెక్కలు ముక్కలు చేసుకొని పంటలు పండించే కౌలు రైతులను ఆదుకుంటామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చింది. వారికి యేటా రూ.15 వేలు చెల్లిస్తామని పేర్కొంది. వారికి ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. భూములు లేని పేద రైతులకు ఇన్నాళ్లు ప్రభుత్వాలు పట్టించుకోలేదు. ఇప్పుడు వారిని ఆదుకునేందుకు మార్గం సుగమం అవుతోంది. చీడపీడల కారణంగా పంటలు దెబ్బతిన్నా, చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలు, ఇతరత్రా ప్రకృతి విపత్తులతో నష్టపోయినా ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం భూ యజమానికి కౌలు చెల్లించాల్సిందే. కాంగ్రెస్ హామీ అమలైతే కౌలు రైతులకు మంచి రోజులు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

యేటా పెరుగుతున్న కౌలు రేట్లు

కౌలు రేట్లు యేటా పెరుగుతుండటంతో రైతులపై అధిక భారం పడుతోంది. ప్రస్తుతం నీటి వసతులు ఉన్నచోట ఎకరా భూమికి సంవత్సరానికి రూ.15వేల పైచిలుకు పలుకుతోంది. నీటి వసతులు తక్కువగా ఉన్నచోట రూ.10వేల నుంచి 12వేల వరకు యజమానులు వసూలు చేస్తున్నారు. పదేళ్ళలో కౌలు రేట్లను పరిశీలిస్తే దాదాపు మూడు రెట్లు పెరిగాయి. 2010లో ఎకరాకు రూ.3 వేలు ఉన్న కౌలు భూముల ధరలు, 2022లో రూ.15వేలు ఉండగా 2023లోనూ అదే మాదిరిగా కౌలు రేట్లు వసూలు చేశారు. పంటతో సంబంధం లేకుండా అగ్రిమెంటు ప్రకారం భూముల యజమానులకు కౌలు రైతులు పై రేట్లు చెల్లించాల్సి వస్తోంది.

పెట్టుబడులూ అధికమే

పంటలు పండించేందుకు కౌలు రైతులు పెట్టే పెట్టుబడులు సైతం అధికంగానే ఉంటున్నాయి. సరాసరి ఎకరా విస్తీర్ణం సాగు కోసం దున్నేందుకు ట్రాక్టర్ కిరాయి రూ.6 వేలు వెచ్చించాల్సి వస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. అలాగే నాటు వేయడానికి రూ.4 వేలు, ఎరువుల కోసం రూ.8 వేలు, కలుపు తొలగించేందుకు రూ.3 వేలు, పంట సమయంలో కోత మెషీన్‌కు గంటన్నరకు రూ.3000 చెల్లిస్తున్నారు. ఈ లెక్కన ఎకరా సాగు చేసేందుకు రైతులు సరాసరి రూ.21 వేలకుపైగా ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది. పెట్టుబడులు యేటా పెరుగుతుండటంతో కౌలు రైతు అధిక భారం మోయక తప్పడంలేదు. గతేడాది రూ.6 వేలు ఉన్న ట్రాక్టర్ కిరాయి ఈయేడు వెయ్యి రూపాయల వరకు పెరిగింది. ఎరువుల ధరలు సరాసరి రూ. 2వేల వరకు పెరిగినట్లు రైతులు వాపోతున్నారు. 2017 వరకు జిల్లాలో 300 మంది కౌలు రైతులు ఉండగా 172 మందికి ప్రభుత్వపరం గా గుర్తింపు కార్డులు అందజేశారు. రూ.3 లక్షల వరకు రుణం మంజూరు చేశారు. అనంతరం కౌలు రైతు గుర్తింపు కార్డులను ప్రభుత్వం రద్దు చేయగా బ్యాంకులు రుణాలు నిలిపి వేశాయి. పంట పెట్టుబడుల కోసం ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి నిలువు దోపిడీకి గురవుతున్నారు.

చట్టాలు చచ్చుబండలు

కౌలు రైతులకు ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ లైసెన్స్‌డ్ కల్టివేటర్స్ రూల్స్–2012 చట్టం అమల్లో ఉండేది. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం రావడంతో చట్టం కనుమరుగైంది. 2016–17 వరకు చట్టాన్ని అమలు చేసిన ప్రభుత్వం అనంతరం పట్టించుకోవడంలేదు. చట్టంలో భాగంగా రెవెన్యూ అధికారులు కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేసేవారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద రైతుల వివరాలు నమోదు చేసే వారు. కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు అందేవి. క్రాపు లోన్ మినహాయించి ఇతరత్రా రుణాలు పొందేందుకు ఉపయోగపడేవి. బీఆర్ఎస్ ప్రభుత్వం కౌలు రైతుల గుర్తింపును రద్దు చేయడంతో ప్రభుత్వపరంగా వీరికి ఎలాంటి సహాయ సహకారాలు అందడంలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రుణమాఫీ ప్రకటించి, రైతుబంధు కింద ఎకరానికి యేటా రూ.8వేలు అందించినా భూ యజమానికే తప్ప కౌలు రైతులకు ఎలాంటి ప్రయోజనం కలగలేదు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, తమనూ రైతుబంధు పథకం పరిధిలోకి తెచ్చి, పెట్టుబడి సాయం అందజేయాలని కౌలు రైతులు విజ్ఞప్తి చేసినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు.

ఆత్మహత్యలే శరణ్యమని

అధికరుల లెక్కల ప్రకారం జిల్లాలో సుమారు 3వేల మంది కౌలు రైతులు ఉన్నారు. పంట దిగుబడిరాక, అప్పులు తీర్చే మార్గం కానరాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. కోటపల్లి మండలం పుల్లగామకు చెందిన కౌలు రైతు కామ లింగయ్య (51) పత్తి పంట ప్రాణహిత వరదల్లో మునిగి నష్టం వాటిల్లగా 2022 సెప్టెంబరు 20న ఆత్మహత్య చేసుకొన్నాడు. భీమారం మండలం కొత్తపల్లికి చెందిన దుర్గం శ్రీనివాస్ (27) నాలుగెకరాలను కౌలుకు తీసుకొని పత్తి సాగు చేయగా అధిక వర్షాల కారణంగా దిగుబడి రాక అక్టోబర్ 27న ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తాండూరు మండలం రేపల్లె వాడకు చెందిన పెద్దపల్లి లక్ష్మి (41) అనే కౌలు రైతు భార్య పంట దిగుబడి తగ్గి నవంబరు 16న పురుగుల మందు తాగగా 18న మృతి చెందింది. అదే నెల 29న కాసిపేట మండలం కొండాపూర్ చెందిన కొమిరె కనకయ్య (39) పంట దిగుబడి రాక బలవంతపు మరణానికి పాల్పడ్డాడు. లక్షెట్టిపేట మండలం చందా రంలో పంట దిగుబడి రాక డిసెంబరు 11న పురుగుల మందు తాగి ఆకుల మల్లయ్య (45) అనే కౌలు రైతు ఆత్మహత్య చేసుకోగా, కన్నెపల్లి మండలం జనకాపూర్ చెందిన కౌలు రైతు మేడి శ్రీనివాస్ (40) అదే నెల 12న తనువు చాలించాడు.

## ఎల్లమ్మ ఉప్పలమ్మ తల్లి గుడిలో చోరీ




మధిర రూరల్ జనవరి 7 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో దెందుకూరు నిదానపురం క్రాస్ రోడ్ వద్ద లిఎల్లమ్మ ఉప్పలమ్మ తల్లి అమరావతి అమరలింగేశ్వర స్వామి దేవాలయం లో శని వారం అర్ధ రాత్రి గుడి తాళాలు పగలకొట్టి హుండీలు ఉన్న సుమారు 10,000కానుకలను దొంగిలించార నీ ,స్థానిక పోలీసులకు సమాచారం అందించినట్లు దేవాలయం పూజ నర్సింగి చిన్న నాగయ్య మీడియాకు వెల్లడించారు. అనంతరం పోలీసులు కానిస్టేబుల్ మాధవ్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు

## ఉప ముఖ్యమంత్రి ని కలిసిన బీపీ నాయక్



మధిర, బోనకల్ ప్రజా పాలన ప్రతినిధి: ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్కమల్లుని జిల్లా కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్, పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం శుభాకాంక్షలను తెలియజేశారు, అనంతరం కిషోర్ కుమార్ సూచనలతో స్థానిక సమస్యలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు భూక్యా భద్రు నాయక్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజ్వరిల్లే జ్వాలలు!

## సౌర గాలులపై అధ్యయనం

- మరీ దగ్గర నుంచి ఫొటోల సేకరణ
- సూర్యుడికి సమీపంలో మన రాకెట్
- లగ్రాంజ్ పాయింట్ కక్ష్యలోకి ఆదిత్య ఎల్-1
- 127 రోజులు ప్రయాణించిన ఆదిత్య
- వివిధ విన్యాసాలతో సక్సెస్ చేసిన ఇస్రో

భగభగలాడే అగ్నిగుండం లాంటి సూర్యుడ్ని పరిశోధించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఆదిత్య ఎల్ 1 వ్యోమనౌకను పంపించింది. ఈ ప్రయోగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. చారిత్రాత్మక ఘట్టం అనదగ్గ రీతిలో ఆదిత్య ఎల్ 1 భూమికి 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని లగ్రాంజ్ పాయింట్ 1 వద్ద ఉన్న సౌర కక్ష్యలోకి ప్రవేశించింది. ఈ లగ్రాంజ్ పాయింట్ 1 నుంచి ఆదిత్య ఎల్ 1 సూర్యుడి ఉపరితలం గురించి పరిశోధనలు చేపట్టనుంది.

**127 రోజుల జర్నీ..**

గతేడాది సెప్టెంబరు 2న శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి ఆదిత్య ఎల్ 1 నింగికి ఎగిసింది. ఈ వ్యోమనౌకను పీఎస్ఎల్వీ సి57 రాకెట్ రోదసిలోకి మోసుకెళ్లింది. లగ్రాంజ్ పాయింట్ 1 వద్ద కక్ష్యలోకి చేరేంతవరకు ఆదిత్య స్పేస్ క్రాఫ్ట్ 127 రోజులు ప్రయాణించింది. ఇస్రో వివిధ విన్యాసాలతో ఆదిత్య ఎల్ 1ను లగ్రాంజ్ పాయింట్ 1 దిశగా తీసుకెళ్లింది.

**ప్రజ్వరిల్లే జ్వాలల చిత్రీకరణ..**

ఇందులోని హై ఎనర్జీ ఆర్బిటింగ్ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్ సూర్యుడిపై ప్రజ్వరిల్లే జ్వాలలను చిత్రీకరించింది. ఇక, సోలార్ విండ్ అయాన్ స్పెక్ట్రోమీటర్ సౌర గాలులను అధ్యయనం చేస్తుంది. ఆదిత్య ఎల్ 1లోని సోలార్ అల్ట్రావయొలెట్ ఇమేజింగ్ టెలిస్కోప్ ఇప్పటికే సూర్యుడి చిత్రాలను అతి చేరువ నుంచి చిత్రీకరించింది.



# గ్రేట్ ఎఫర్ట్!

## బాలిక ధైర్యవంతురాలు

దేశరాజధాని న్యూఢిల్లీలోని ఎయిమ్స్‌లో అరుదైన సర్జరీ జరిగింది. అక్షిత అనే ఐదేళ్ల బాలిక స్పృహలో ఉండి బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ చేయించుకుంది. చిన్నారిని మెలకువతో ఉంచి న్యూరో సర్జన్ల బృందం కణితిని విజయవంతంగా తొలగించింది. మెలకువగా ఉండి ఈ సర్జరీని చేయించుకున్న ప్రపంచ అతి పిన్న వయస్కురాలిగా బాలిక నిలిచిందని ఎయిమ్స్ డాక్టర్లు వెల్లడించారు. ఈ సర్జరీ టెక్నిక్‌ని 'అవేక్ క్రానియోటమీ'గా పిలుస్తారని, ఎడమ పెరిసిల్వియన్ ఇంట్రాయాక్సియల్ బ్రెయిన్ ట్యూమర్ తొలగింపులో దీనిని ఉపయోగించినట్టు డాక్టర్లు వెల్లడించారు. కాగా, జనవరి 4వ తేదీన ఈ సర్జరీ జరిగినట్టు ఎయిమ్స్ అధికారులు వెల్లడించారు.

- మెలకువతో ఉండి బ్రెయిన్ సర్జరీ చేయించుకున్న చిన్నారి
- ఢిల్లీ ఎయిమ్స్‌లో అక్షితకు అరుదైన శస్త్రచికిత్స
- 'అవేక్ క్రానియోటమీ' చికిత్స
- మెదడు ఎడమవైపు భాగంలో కణితి తొలగింపు

**బాలిక మెదడులో కణితి గుర్తింపు..**

బాలిక మెదడు ఎడమ వైపు భాగంలో స్పీచ్ లేదా లాంగ్వేజ్ ప్రాంతానికి ఆనుకుని కణితి ఉన్నట్టుగా చిన్నారి మూర్ఛల హిస్టరీ, మెదడు ఎంఆర్ఐ స్కాన్‌ల ద్వారా వైద్యులు గుర్తించారు. బాలికకు లోకల్ అనస్థీషియా ఇవ్వడానికి తీసుకున్న సమయంతో కలిపి మొత్తం 3 గంటలపాటు సర్జరీ కొనసాగిందని డాక్టర్లు తెలిపారు. ప్రక్రియ అంతా బాలిక స్పృహలోనే ఉండడంతో న్యూరో సర్జన్ల బృందం కణితిని విజయవంతంగా తొలగించిందని, మేల్కొని ఉన్నప్పుడు కణితిని తొలగించడం ద్వారా నరాల సంబంధిత లోపాలను చాలా వరకు తగ్గించవచ్చని ప్రకటనలో పేర్కొన్నారు. అయితే కొంత నొప్పిని అనుభవించాల్సి ఉంటుందని వెల్లడించారు.

**సర్జరీ సమయంలో ఇలా చేశారు..**

ఆపరేషన్ ప్రక్రియ మధ్యలో మూర్ఛ రాకుండా బాలిక మెదడు ఉపరితలంపై ఐస్ కోల్డ్ సెలైన్‌ను ఉపయోగించామని డాక్టర్లు తెలిపారు. సర్జరీ సమయంలో చిన్నారికి వివిధ వస్తువులు, జంతువుల బొమ్మలను చూపించారు. కాగా సర్జరీ అనంతరం చిన్నారి అక్షిత ఆరోగ్యంగానే ఉందని, సోమవారం ఇంటికి పంపించనున్నట్లు ఎయిమ్స్ వైద్యులు తెలిపారు. డాక్టర్ మిహిర్ పాండియా, డాక్టర్ జ్ఞానేంద్ర పాల్ సింగ్ నేతృత్వంలోని బృందం ఈ సర్జరీ నిర్వహించింది.

